సంపుటం 18 సంచిక 57 | రిజిస్టర్ నెం. H 46 | సాపితము—125

గోలకొండపత్రిక

3—3—1960 హైదరాబాదు గురువారం | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. | 4 పేజీలు 7 నయాపైసలు

నెయ్యి, వెన్నలపై కొనుగోలుపన్ను విధింపు

హైదరాబాద్, మార్చి 2: నెయ్యి, వెన్నలపై ఒకేసారి కొనుగోలు పన్నును విధించాలనే ప్రతిపాదనను రాష్ట్ర శాసనసభ నేడు ఆమోదించినది. రూపాయికి 2 నయాపైసల చొప్పున అన్ని దశలలోనూ అమ్మకంపన్నును వసూలుచేయడంగాక రూపాయికి 4 నయాపైసలచొప్పున ఒకేసారి కొనుగోలుపన్నును వసూలు చేయడానికి ఉద్దేశించిన యీ బిల్లును ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించారు. ఒక్క గుంటూరు జిల్లానుండియే సహా యితర రాష్ట్రాలకు రు. 5 కోట్ల విలువైన నెయ్యి, వెన్న దిగుమతి అవుతున్నట్లు మంత్రి చెప్పారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) సవరణను ఉపసంహరించుకోవడంతో సభ ప్రతిపాదనను ఆమోదించినది.

దయ చేయండి! ఎండకాలమంతా చల్లదనానికు
జనతా కూల్ డ్రింక్స్
ఫోన్ నెం: 524.
ఉస్మాన్‌గంజ్ ఎదుట.
పెళ్ళిళ్లకు, బంధు మిత్రులకు హాయిని, ఆనందాన్ని యిచ్చే కూల్ డ్రింక్స్ సరసమైన రేట్లకు సప్లయి చేయబడును.
ఇట్లు
అట్లూరి పూర్ణచంద్రరావు.

101211

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకఆహారమండలంకావాలంటేపొందవచ్చు

'కాని ప్రస్తుత ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాను'

'మొత్తందేశానికి ఒకేఆహారమండలాన్నిఏర్పాటు చేసే విషయాన్ని ఆలోచిస్తున్నాను'

లోకసభలోకేంద్రఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 2

కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ మొత్తము దేశానికి ఒకే ఒక ఆహార మండలాన్ని ఏర్పాటుచేసే విషయాన్ని ఆలోచిస్తున్నానన్నారు.

ఆహార మండలాల ఉపయోగమేమిటని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించగా మంత్రి అలా చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక ఆహార మండలముగా పరిగణించాలని రాష్ట్రం కేంద్రప్రభుత్వాన్ని కోరినదని, కేంద్రం అందుకు అంగీకరించలేదనీ ఆంధ్ర ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగములో చెప్పిన విషయము మంత్రికి తెలుసునా అని శ్రీ వి. రామిరెడ్డి ప్రశ్నించగా ఆంధ్రప్రభుత్వము గట్టిగా కోరితే ప్రత్యేక మండలాన్ని పొందవచ్చునన్నారు. అయితే ప్రస్తుత ఏర్పాటును కొనసాగించేందుకు ఆంధ్రప్రభుత్వాన్ని తాను ఒప్పించానన్నారు.

నెహ్రూకు మాస్కో ఆహ్వానం

ముస్సుందు నిలుచుబట్టి చూడగలనని శ్రీ నెహ్రూ

కలకత్తా, మార్చి 2

మాస్కోకు తాము వెళ్ళాలనుకుంటున్నామని, ఐతే ప్రస్తుతం ఎట్టి కార్యక్రమం లేనందువల్ల అవకాశం లభించినప్పుడు మాస్కో వెళ్ళవలసి తటస్థపడగలదని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఒకని మృతి, నల్గురికి గాయాలు

నాగపూర్, మార్చి 2

నాగపూర్‌కు సమీపంలోగల రైల్వే యార్డులో ఒక తాత్కాలిక లెవల్ క్రాసింగ్ వద్ద రెండు షంటింగ్ వాగన్‌లు మోటార్ ట్రక్‌కు తగలడంవల్ల ఒకరు మరణించారు. నల్గురు గాయపడినారు.

అన్నదమ్ముల వలె విడిపోవాలి

బొంబాయి శాసనసభను ప్రారంభిస్తూ గవర్నర్ ఉద్బోధ

బొంబాయి, మార్చి 2

బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ నేడిక్కడ బొంబాయి శాసన సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ద్విభాషా బొంబాయిరాష్ట్రం అవగాహనం, సహృద్భావ వాతావరణంలో విభజించ బడగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. సోదరులవలె విడిపోయి మహారాష్ట్రులు, గుజరాతీయులు మంచి పొరుగువారుగా ఉండగలరనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ద్విభాషా బొంబాయి రాష్ట్ర శాసన సభలో ప్రథమపర్యాయం నేడు గవర్నర్ ప్రారంభోత్సవ ప్రసంగం సందర్భంలో సభ్యులంతా సభలో కూర్చుండి ఉన్నారు లోగడ సభ్యులు మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఏర్పడాలని కోరుతూ పాలకులు జరిపేవారు.

మైసూరు శాసన సభ

బెంగుళూరు, మార్చి 3: మైసూరు శాసనసభల సంయుక్త సమావేశంలో మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజ ఒడయార్ ప్రసంగిస్తూ రాష్ట్రములో వెయ్యి నే పాత్రసహకార సంఘాలు నచ్చే ఏడు ఏర్పాటు చేయబడుతాయన్నారు.

మహారాష్ట్ర ఏకీకరణ సమితి సభ్యులు ఇద్దరుగురు ఆ సందర్భంలో బల్లలుకొట్టి నినాదాలుచేస్తూ హాలు జరిపారు.

బీదలకు ఉచితంగా లీగల్ సహాయం

శ్రీ కె. అంతయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 2

బీదలకు ఉచిత లీగల్ సహాయం చేయడానికి ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసినా ఆచరణలో అది బీదలకు అంతగా ఉపయోగకరంగా లేదనీ, కేవలం డబ్బు యివ్వలేనందువల్ల న్యాయవాదిని ప్రభుత్వం నియమించాలనీ హరిజన నాయకుడు శ్రీ కె. అంతయ్య, (ఎం.ఎల్.ఏ) మొన్న గవర్నర్ శ్రీ సచార్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌లో శ్రీకాకాని కూడ చేరగలరట

విజయవాడ, మార్చి 2

శాసనసభ్యుడు, కృష్ణాజిల్లా బోర్డు మాజీ అధ్యక్షుడు అయిన శ్రీ కాకాని వెంకటరత్నం తిరిగి కాంగ్రెసులో చేరడానికి నిర్ణయించుకొన్నట్లు తెలుస్తున్నది.

ఈవిషయమై చర్చకు కృష్ణా జిల్లా కాంగ్రెసు సమావేశం మార్చి 6న జరుగుతుంది.

బీదప్రజలపై పన్నుల భారం ఎక్కువైనది

'ఎన్నికలనిధి సేకరణ బడ్జెట్' అని కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై రాజాజీ వ్యాఖ్య

హైదరాబాదు, మార్చి 2

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి విశాఖపట్నం నుండి మద్రాసు వెడుతూ లేగంపేట విమానాశ్రయంలో కొంతసేపాగినప్పుడు విలేకరులు కలుసుకొనగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ "ఎన్నికలనిధి సేకరణ బడ్జెట్" అని దాన్ని వర్ణించారు.

ఈ బడ్జెట్ ప్రతిపాదనల ఫలితంగా బీదప్రజలు, మధ్యతరగతివారు తాము కొనే ప్రతివస్తువునకూ ఎక్కువ వెచ్చించవలసి వస్తుందటం విచారకరమన్నారు. ధనికులైన పారిశ్రామిక వేత్తలు కంపెనీ మేనేజిమెంట్లు అలాగే విడువబడినవి.

ఈబడ్జెట్, రైల్వే బడ్జెట్ విధించగోరే పరోక్ష పన్నులవలన బీదలు తమ జీవన స్థాయిని అభివృద్ధి పరుచుకోలేరన్నారు. కాంగ్రెసు అనుసరించేవిధానాలవలన ఏదీ ఆశించలేమన్నారు

స్వతంత్రపార్టీకి ఆదరణ

తానువెళ్ళిన ప్రతిచోటా స్వతంత్ర పార్టీపట్ల అధికశ్రద్ధ కనబరచబడటం తనకెంతో సంతోషాన్ని కల్గించినదని రాజాజీ అన్నారు. రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం మున్నగుచోట్ల అనేకసభలలో ఆయనప్రసంగించారు. పార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా వారితోటే పర్యటించారు.

రాజాజీని విమానాశ్రయంలో స్థానిక స్వతంత్రపార్టీ నాయకులు కార్యకర్తలు కలుసుకొనిమాట్లాడారు.

(పి. టి. ఐ.)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

నిర్మాణ కార్యక్రమం సంతృప్తికరంగా సాగుతోంది

న్యూఢిల్లీ, మార్చి 2

నాగార్జున ప్రాజెక్టు నిర్మాణకార్యక్రమం మొత్తంమీద సంతృప్తికరంగా సాగుతోందని కేంద్ర ఇరిగేషన్ విద్యుత్తుశాఖ ఉపమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ లోకసభలో ఈవేళ శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ చెప్పారు. నిజానికి ఈ ప్రాజెక్టులో కొన్ని భాగాలకు సంబంధించిన నిర్మాణం నిర్దిష్ట కార్యక్రమంకంటే కూడా వేగంగా సాగిపోతోందనీ, 1959-60లో ప్రాజెక్టు క్రింద రూ. 8.5 కోట్లు ఖర్చు అంచనావేయబడిందనీ, ఆయన వివరించారు. ప్రణాళికలో సూచించిన ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రథమ దశలో ఎడమకాల్వలో 11,000 క్యూసెక్కులనీరు ప్రవహించడానికి అవకాశం ఉంటుందనీ, అయితే ప్రాజెక్టు మరుసటిదశలో యింకా ఎక్కువ నీరు ప్రవహించేందుకు వీలుగా కాలువకు సంబంధించిన రాతి కట్టడపు డిజైన్లు రూపొందించబడుతున్నాయనీ కుమారి ఎమ్. చేదకు మారి అడిగిన మరో ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ శ్రీ హాథీ తెలియచేశారు.

ప్రణాళికలో పొందుపరచబడిన పథకం ప్రకారం ఎడమ కాల్వ 108 మైలు వరకు నిర్మించబడుతుందనీ, ప్రాజెక్టు మరుసటి దశ నిర్మాణానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవద్దనుంచి భారత ప్రభుత్వానికి ఇంతవరకు నిర్దిష్టమైన ప్రతిపాదన ఏదీ అందలేదనీ, అందువల్ల 108వ మైలుకావల ఎడమ కాల్వను పొడిగించే ప్రశ్న ఇప్పుడు ఉదయించదనీ ఉపమంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామప్రాంతాలలో విద్యుత్ సౌకర్యాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సౌకర్యాల నిర్మాణ కార్యక్రమానికి పిల్లర అభివృద్ధినిధి నుంచి ఈక్రింద పేర్కొనిన విధంగా సహాయం చేయవలసిందని కేంద్రాన్ని కోరినట్లు, ఇరిగేషను విద్యుత్తుశాఖ ఉపమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ లోకసభలో ఈవేళ శ్రీ మధుసూదన్‌రావు అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు:- 1958-59- రూ. 1 77 లక్షలు. 1959-60- రూ. 14 3 లక్షలు.

గ్రామీణ విద్యుత్పథకాలతోసహా పిల్లర అభివృద్ధి పథకాలకోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఈక్రింది బుడ్జాలు ఇవ్వబడ్డాయి:- 1958-59 రూ. 250లక్షలు 1959-60 అభ్యర్థన 1960 జనవరి 8వ తేదీన అందింది; అది యింకా పరిశీలనలోఉంది; అని శ్రీ హాథీ వివరించారు.

రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్

మార్చి 7వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు నిజాం కళాశాల ఆవరణలో ఒకబహిరంగసభలో ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్ర పథకాలకు కేంద్ర సహాయం

కోచ్చించబడగలదని మంత్రి ఆశాభావం

హైదరాబాద్, మార్చి 2

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటిసాయింత్రం శాసన మండలిలో శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రం 1959-60 సం॥లో ప్రణాళికా పథకాన్ని అమలుజరపడానికి వీలుగా కేంద్రసహాయాన్ని అధికంచేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం భారతప్రభుత్వాన్ని కోరిందన్నారు.

ఈవిజ్ఞప్తిని కేంద్రం మన్నించి యీ సం॥ కాకపోయినా వచ్చేసంవత్సరం అయినా అదనపు ఆర్థికసహాయాన్ని చేయగలదని ఆశించబడుతుందన్నారు.

1959-60 సంవత్సరపు పథకాలకు రాష్ట్రము రు. 1487 లక్షల కేంద్ర ఋణాన్ని రు. 710 లక్షల గ్రాంటును ఆశించినదనీ, కేంద్రము రు. 19 కోట్లు కేటాయించి అందులో రు. 11 కోట్లను 1959 నవంబర్ వరకూ యిచ్చినదనీ ఆర్థికమంత్రి అన్నారు. ప్రణాళికాపథకాలకు యీ సంవత్సరము మొదటి 8 మాసాలలో 18 కోట్ల 24 లక్షల రూపాయిలు ఖర్చయినదన్నారు.

అగాదిర్ మృతుల సంఖ్య 6 వేలు

భూకంపానికి మృతసామ్రాజ్యంగా మారిన పట్టణంలో మిగిలినవారి సంరక్షణకు ఏర్పాట్లు

రాబాత్, మార్చి 2

అగాదిర్ భూకంపంలో మృతులసంఖ్య 5000నుండి6,000 వరకూ ఉంటుందని మొరాకో జాతీయ పోలీసు అధికారి రాజా మహమద్‌కు చెప్పాడు. చనిపోయినవారిలో చాల వందలమంది ఐరోపావారున్నారని గూడ పేర్కొన్నారు.

నేడు మృత దేహాలకొరకు సహాయ దళాలు ప్రయత్నించగా అనేక వేలు దొరికినవి.

పట్టణమంతా శిథిలమైఉంది. అనేకమంది వచ్చి ఆ శిథిలాలను చూసి పోతున్నారు. గాయపడినవారి ఆర్తనాదాలు పట్టణమంతా అలముకొంటున్నవి.

నగరంనుండి విమానాలలో ప్రజల్ని చేరవేస్తున్నారు. బ్రిటిష్, ఫ్రెంచి యితర యాత్రికులు కాసబ్లాంకా మున్నగుపోట్లకు విమానాలలో తరలిపోతున్నారు.

మొత్తంపట్టణం మృత సామ్రాజ్యంగా కనిపిస్తున్నది. చనిపోయినవారిలో 1,500 మంది ఫ్రెంచి వారుంటారని అంచనా వేయబడుతున్నది.

కాబుల్‌కు ప్రధాని కృశ్చేవ్ చేరిక

మాస్కో, మార్చి 2

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ తన ఆసియా పర్యటనను ముగించుకొని నేడు విమానములో కాబుల్ చేరినట్లు "టాస్" వార్తాసంస్థ పేర్కొన్నది.

నెహ్రూ ఢిల్లీచేరిక

న్యూఢిల్లీ, మార్చి 2: సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తో కలవడానికి కలకత్తా వెళ్ళిన ప్రధాని నెహ్రూ నేటి మధ్యాహ్నము ఢిల్లీకి తిరిగి వచ్చారు.

కేంద్రసమాచారసర్వీసు ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 2

భారత ప్రభుత్వం మార్చి 1 నుండి పని చేసే విధంగా కేంద్ర సమాచార సర్వీసును ఏర్పాటు చేసింది.

ఇందులో ఆలిండియా రేడియో, పత్రికా సమాచారశ్యాఖలో, ప్రచురణల విభాగం, ఫిల్మువిభాగం, వార్తాపత్రికల రిజిస్ట్రార్, అడ్వర్టయిజింగ్ అండ్ విజుయల్ పబ్లిసిటీ డైరెక్టొరేట్, ఫీల్డు పబ్లిసిటీ డైరెక్టొరేట్‌లలోని జర్నలిస్టులు ఉంటారు.

350 మందితో యీ సర్వీసు ఆరు గ్రేడ్లుగా విభజించబడింది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు అస్వస్థత

లండన్, మార్చి 2

లండన్‌లోని భారత హైకమీషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు అస్వస్థత కారణంగా ఆమె కార్యక్రమాలన్నిటినీ రద్దుచేసుకొన్నారు అయితే అంత ప్రమాదం ఏమీ లేదని తెలుస్తున్నది.

"శ్రీకృష్ణ రాయబారం"

హైదరాబాదు, మార్చి 2

చంద్రకళా పిక్చర్స్‌వారి "శ్రీకృష్ణ రాయబారం" తెలుగు చిత్రం రేపు మధ్యాహ్నం 2-30 గంటలకు రామకృష్ణ మహల్ టాకీసులో మంత్రులు, శాసనసభ్యులు, పత్రికలవారికి, యితరులకు ప్రత్యేకంగా చూపబడుతుంది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహిస్తారు. పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రదర్శనాన్ని ప్రారంభోత్సవం చేస్తారు.

శాసన మండలిలోకూడ బడ్జెట్‌పై చర్చ ప్రారంభం

తిండిగింజల ధరల్ని అదుపులో పెట్టడానికి ప్రభుత్వ వ్యాపారమే మార్గమని శ్రీఆనందం

హైదరాబాద్, మార్చి 2

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి నేటి సాయంత్రం సమావేశమైనప్పుడు 1960-61 సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్‌పై నాలుగు రోజుల సాధారణ చర్చను ప్రారంభించినది. ప్రతిపక్ష నాయకుడు శ్రీ మహమ్మద్ మొహియుద్దీన్ చర్చను ప్రారంభిస్తూ తిండిగింజలధరల పెరుగుదలను అదుపులో పెట్టడంలో ప్రభుత్వం విఫలమైనదన్నారు.

ప్రభుత్వ కార్మిక విభాగాన్ని విమర్శిస్తూ ట్రిబ్యునల్ అవార్డుల్ని అమలు జరపని సందర్భాలు చాల ఉన్నవన్నారు. వివిధ ట్రేడ్ యూనియన్ల పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతున్నదన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలన్నారు

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (కాం). పరిశ్రమల్ని వివిధ ప్రాంతాలలో దూరదూరంగా ఉంచడం మంచిదన్నారు.

శ్రీ బాచినబుచ్చయ్యరావు (స్వతంత్ర) పాకాకు ఉత్పత్తిదార్లకు ఋణాలిచ్చి తోడ్పడాలన్నారు. సర్కారు జిల్లాలు నిర్లక్ష్యం చేయబడినవన్నారు.

శ్రీ మామిడిపూడి ఆనందం (కాం). తిండిగింజల ధరల్ని అదుపులో పెట్టడానికి ప్రభుత్వ వ్యాపారమే మార్గమన్నారు.

శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి (స్వ). ప్రభుత్వ శాఖలన్నిటికీ శాసన సభ్యులతో సలహా సంఘాల్ని ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (స్వ) జాతీయాదాయము పెరిగినా, దానివలన సామాన్య మానవునికి ప్రయోజనము కలగ లేదన్నారు.

వాయిదా తీర్మానం నిరాకరణ

కమ్యూనిస్టులపై ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శాసనసభలో పదే అన్నారని ఆరోపిస్తూ శ్రీ గంగారాం (కమ్యూ) ప్రతిపాదించ గోరిన వాయిదా తీర్మానానికి శాసనమండలిలో అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు అనుమతి నిరాకరించారు. ముఖ్యమంత్రి అలా అనలేదన్నారన్నారు.

శ్రీ హరి సర్వోత్తమరావు జోహార్లు

ప్రముఖ ఆంధ్ర నాయకుడు శ్రీ హరి సర్వోత్తమరావు మృతి చెందినట్లు ప్రకటించి శ్రీ మాడపాటి హనుమంతరావు సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు.

అంతకుముందు సభానాయకుడైన ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని సభ్యులంతా రెండు నిమిషాలు నిలబడి ఆమోదించారు.

శ్రీయుతులు ముక్కు మొహియుద్దీన్, గొట్టిపాటి బ్రహ్మయ్య, కాళోజి నారాయణరావు, డి. వి. సుబ్బశాస్త్రి ఐ. సదాశివన్, శ్రీమతి కడప రామసుబ్బమ్మ, అధ్యక్షులు శ్రీ వానుమంతరావు స్వర్గీయుని సేవలకు జోహార్లు అర్పించారు.

డిఫయన్స్‌క్లబ్‌లో విందు

సికింద్రాబాద్, మార్చి 2

సికింద్రాబాద్ మహాత్మాగాంధీరోడ్‌లోని డిఫయన్స్‌క్లబ్ సభ్యులు మొన్న సాయంత్రం సికింద్రాబాద్ వచ్చిన బొంబాయిలోని చందూలాల్ మెహతా కంపెనీ డైరక్టర్ శ్రీ నవనీతరాయ్ మెహతా, శ్రీ వదిలాల్ మెహతాల గౌరవార్థం విందుచేశారు. వారు న్యూమోరిస్ మినీమైనర్ వారు ప్రదర్శనం సందర్భంలో యిక్కడికి వచ్చారు.

డిఫయన్స్‌క్లబ్ అధ్యక్షుడుడిఫయన్స్ ఆర్గనైజేషన్స్ మేనేజర్ అయిన శ్రీ కె. సి. మెహతా అతిథులకు పూలమాల వేసి స్వాగత ప్రసంగం కావించారు. శ్రీ నవనీత్‌రాయ్ మెహతా కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణప్రాంతాలఅభివృద్ధిపట్ల ఎక్కువశ్రద్ధ చూపాలి

శాసనసభచర్చలో శ్రీబత్తినరామకృష్ణారెడ్డి విజ్ఞప్తి: కోర్టుఫీజును తగ్గించాలని శ్రీఎక్కాటె

హైదరాబాద్, మార్చి 2

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు రాష్ట్ర శాసనసభలో రాష్ట్రమంత్రులు హెడ్‌క్వార్టర్స్‌సిబ్బంది, రాష్ట్రశాసన సభ, న్యాయ, పోలీసు పరిపాలనల పద్దులక్రింద రు. 8,94,00,700 గ్రాంట్లకై ప్రతిపాదించిన డిమాండ్లపై జరిగిన చర్చసందర్భంగా ప్రసంగించిన సభ్యులు పోకగా న్యాయం లభించేటట్లు కోర్టుఫీజు చట్టాన్ని సవరించాలనీ, అవినీతిని నిర్మూలించాలనీ, పరిపాలనను సంస్కరించాలనీ కోరారు.

ఒక కాంగ్రెసుసభ్యుడు, ఒకకమ్యూనిస్టుసభ్యుడు శాసనసభ సెక్రటేరియట్ ప్రభుత్వ కంట్రోలులోగాక స్పీకర్ కంట్రోలులో ఉండాలనిసూచించారు.

కోర్టుఫీజును హెచ్చించినందున పేదలుఅసలే పేదలగా కోర్టులకు వెళ్ళలేక పోతున్నారని ఒక కాంగ్రెసుసభ్యుడన్నారు.

పరిపాలనాసంస్కరణలసంఘాన్ని, అవినీతి నిరోధకశాఖను రద్దుచేసే సూచనను అనేకమంది సభ్యులు ఆక్షేపించారు. ఒకకాంగ్రెసుసభ్యుడు మంత్రులు ఆక్రమించుకొన్న భవనాలు చాలపెద్దవనీ, అందులోఒకభవనంలో యిద్దరు మంత్రులుండవచ్చునీఅన్నారు.

శ్రీ బద్దం ఎల్లారెడ్డి (కమ్యూనిస్టు) చర్చ ప్రారంభిస్తూ పరిపాలనా విధానములో పెద్దమార్పు వస్తేనే సమర్థన ఉంటుందన్నారు. శాసనసభ సెక్రటేరియట్ స్పీకర్ అధీనములో ఉండాలన్నారు. శాసనసభలో నేయబడిన పోలీసులను అమలు జరపాలన్నారు.

శ్రీ ఆర్. వి. రామకృష్ణరావు (కాం) సాంస్కృతిక వ్యవహారాలకు ప్రత్యేకశాఖను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రములోని అన్నిప్రధాన పట్టణాలలోనూ థియేటర్లను నెలకొల్పాలన్నారు. శ్రీమతి గోడగం అమ్మన్నరాజా (కాం) ఆహార పదార్థాలలో కల్తీవిపరీతముగా ఉందనీ, దాన్ని అరికట్టడానికి ప్రభుత్వముతగు చర్యల్ని గైకొనాలనీ అన్నారు. రాష్ట్ర మంత్రివర్గములో ఒక మహిళను చేర్చుకొన్నందుకు అభినందించారు. అసెంబ్లీ నియమించే కమిటీలన్నిటిలో స్త్రీలకు సభ్యత్వము ఉండాలన్నారు.

శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి (ప్రజాపార్టీ) ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలకు చాల పెద్ద మొత్తాల్ని ఖర్చు చేసినా సామాన్య మానవుని పరిస్థితి జాగు పడలేదన్నారు. గ్రామాలలోని రైతులపై పన్నుల భారం పెరిగినా, రైతులప్రయోజనార్థంగ్రామాల కెట్టి సౌకర్యాలూ కలిగించబడలేదు. వారిపరిస్థితిని బాగుపరిచేప్రయత్నము జరుగడం లేదు. అందువలన రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామీణ సమస్యల విషయమై పరిపాలనావైఖరి మారాలి గ్రామీణపరిస్థితులను మెరుగుపర్చడానికి కృషి జరగాలన్నారు.

మాజీ మంత్రి శ్రీ గోపాలరావు ఎక్కోటె (కాం) కోర్టుఫీజు హెచ్చింపు వలన జస్టిస్ ఖరీదు పెరిగిందన్నారు. ఈ కారణంగానే రాష్ట్రంలో జేరాల సంఖ్య పెరిగిందన్నారు.

డా॥ ముల్కూరి రంగయ్య (కాం) ఏలూరులో వైద్య కళాశాలను నెలకొల్పాలన్నారు.

శ్రీ నాగినేని వెంకయ్య, (స్వ) తెలుగును పరిపాలనాభాషగా చేసే పథకాన్ని వెంటనే అమలు జరపాలన్నారు.

శ్రీ కె. ఆనందరావు, (కమ్యూ) ఉద్యోగుల కర్తవ్యనిర్వహణలో పాలకపక్షం జోక్యం కల్గించుకుంటున్నదన్నారు.

శ్రీ మాధవరావు (కాం) పరిపాలనా ఖర్చును తగ్గించాలన్నారు.

శ్రీ కాశింశెట్టి వెంకటరెడ్డి (కాం) ఉదయగిరి తాలూకాలో అడవుల్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు.

శ్రీ ఎస్. వి. ప్రసాద్ (కమ్యూ) ప్రభుత్వశాఖలలో అవినీతిని నిర్మూలించాలన్నారు. శ్రీ సి. పి. తిమ్మారెడ్డి (కాం) గ్రామీణప్రాంతాల్ని అభివృద్ధి పరచాలన్నారు.

శ్రీమతి ఎల్లాప్రగడ శాకుమారి (కాం) అవినీతి నిరోధానికి ఆకస్మిక పర్యటనలు జరపాలన్నారు.

శ్రీ అనంతరెడ్డి (కమ్యూ) రసాయనిక ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను ప్రస్తావించారు.

శ్రీ ఏగూరు చిన్నప్ప (కాం) ప్రసంగిస్తుండగా సభ రేపటికి వాయిదా పడింది.

బంగారానికి వన్నెలేం
JAY SHREE TEA
FINE DARJEELING TEA
జయ శ్రీ
మేలైన డార్జిలింగ్ టీ
బంగారానికి వన్నె అనవసరం— అలాగే "జయ శ్రీ టీ"కి ప్రచారం అనవసరం. ఎందుచేతనంటే, అది డార్జిలింగ్ టీలో స్వచ్ఛమైనది కావడమే—బహు ఉపకరమైనదికాక సువాసనలో సాటిలేనిది.
ప్రస్తుతం 3 రకాలలో వివిధమైన పరిమాణంలో లభ్యంకాగలదు.
హిమాలయ పాదతలంలో పెరిగినవి
ది జయ శ్రీ టీ గార్డెన్స్ లి.
ఇండియా ఎక్స్‌ఛేంజి, కలకత్తా-1

పూర్ణచంద్రోదయమాత్రలు
శుక్లనష్టమును పోగొట్టి నరములకు బలమునిచ్చును
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందు ముఖ్యపట్టణములలో బ్రాంచీలు 40 ఏజన్సీలు గలవు
హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్, సికిందరాబాద్ బ్రాంచ్: 7-2-18, హిస్సామ్‌గంజ్ రోడ్, పాత పోలీస్ స్టేషన్ ఎదుట.

చక్కెర పరిశ్రమలో వాడే యంత్రాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 2

చక్కెర పరిశ్రమలో వాడే యంత్రాల ఉత్పత్తిని దేశంలోని ఆరు వ్యాపార సంస్థలు ప్రారంభించాయని కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీమను భాయ్ షా లోకసభలో శ్రీ టి. వి. విఠల్ రావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. వచ్చే జనవరితో ఉత్పత్తి ప్రారంభించడానికి వీలుగా నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీలకు యంత్రాలు అందజేయబడగల వనికూడా శ్రీ షా తెలియజేశారు.

భారతదేశ వస్త్రాల ఎగుమతి

భారతదేశంనుంచి విదేశాలకు వస్త్రాల ఎగుమతి పరిస్థితి యిటీవలఅభివృద్ధి చెందినదనీ ఎగుమతులను ప్రోత్సహించే పథకంక్రింద మిల్లులు తమవద్ద వుంచుకోడానికి అనుమతించబడే దిగుమతి చేసుకున్న ప్రత్తి మొత్తం నూటికి 20 వంతులనుంచి 80 వంతులకు పెంచబడినదనీ, ఎగుమతి నిమిత్తం శుద్ధమైన వస్త్రాల ఉత్పత్తికి 3,000 మరమగ్గాల స్థానంకు ఒక పథకం ఖరారు చేయబడినదనీ, ఎగుమతుల ప్రోత్సాహక పథకాన్ని ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తుందనీ కేంద్రవాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో లోకసభలో శ్రీ డి. సి. శర్మ మరో యిద్దరు సభ్యులడిగిన ప్రశ్నకు చెప్పిన సమాధానంలో తెలియచేశారు.

సిమ్లాకు స్వల్పంగా భూకంపం తాకిడి

సిమ్లా, మార్చి 2

నిన్న మధ్యాహ్నం సిమ్లా దానిపరిసర ప్రాంతాలకు భూకంపపుతాకిడి కొద్దిగా తగిలినది. ఇదికొన్ని సెకండ్ల కాలమే కాన్పించినది. ఎట్టి ప్రాణ ఆస్తి నష్టాలు కలిగినట్టు ఇప్పటివరకు సమాచారం అందలేదు.

ప్రధాని నెహ్రూ

కలకత్తా, మార్చి 2

నేటి ఉదయం 9 గంటల తర్వాత కలకత్తానుండి ప్రధానినెహ్రూ ఢిల్లీకి బయలుదేరారు.

ఆఫీసుకు వసతి కావలెను

హైదరాబాద్ నగరంలో క్రింది అంతస్తులో పబ్లిక్ లిమిటెడ్ కంపెనికి ఆఫీసు మరియు 1500 నుండి 2000 చ. అడుగుల వైశాల్యము గల స్టోర్సు కావలెను.

సంప్రదించండి: బాక్స్ నెం: 450 గోలకొండ పత్రిక.

డాక్టర్ అవండి!

మీరు ఇంటివద్ద కూర్చునే పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వం చే రిజిష్టరు కాబడిన కాలేజి నుంచి డిప్లొమాను పొందవచ్చును.

ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి:

INDIAN INSTITUTE OF HOMEOPATHY (H-30) GoalBagh, Amritsar.

19 వ వారము

జెమినీ వారి

పైగామ్ హిందీ

జియాటాకీస్

మల్లేపల్లి.

ఆటలు: 6-30, 9-30 గం॥

మరియు మోహన్-పురంగాబాద్ చంద్రకాంత్ - రాయ్‌చూర్.

(Bahar)

6 వ సంయుక్త వారము

శ్రీ కార్తీ వారి రేణుకాదేవి (పరశురామప్రతాపం) బహుళ్యం

తారాగణం: గుమ్మడి, రమణారెడ్డి, రాజనాల, జి. వరలక్ష్మి.

దీపక్ మహల్ చిత్ర

హైదరాబాద్ నిజాంధారాబాద్

ఆటలు: 6-00, 9-30 గం॥

— ఈస్ట్ ఇండియా యా రి లీ జ్.

(Nima.

వికారి సం॥ ఫాల్గుణ శు॥ పంచమి రా 1-9 భరణి ప 2-40 రా 3-57 మొ:5-43వరకు (శాలివాహన శకము: 13-12-1881) 1960 మార్చి 3 గురువారము

> "ధనములకు, ధాన్యములకు సుత్పత్తిగలములయినవాని దించుకయును హాని గాకయుండ దనరుగు బంధార మొదవదగు సుపార్జనము నియవలయు భూపాలకుండు."
>
> —శాంతి

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 మార్చి 3 గురువారము

భారత ప్రభుత్వ బజెటు (2)

ఈసారి బజెటును పరిశీలించినప్పుడు రక్షణశాఖ మీద వ్యయములో గమనించదగిన పెరుగుదల గోచరించుచున్నది. గడచిన సంవత్సరపు సంఘటనల దృష్ట్యా యీ వ్యయము అనివార్యమగుచున్నది. మన సరిహద్దులమీద చైనాదేశము గావించిన దురాక్రమణవలన దేశరక్షణ విషయములో మనము అప్రమత్తులముగా నుండవలసిన అవశ్యకత వెల్లడియగుచున్నది. పరిస్థితులు ఒకవేళ మరింత తీవ్రమైనచో యింకను హెచ్చుమొత్తాల కొరకు తాను పార్లమెంటును అభ్యర్థించవలసి రాగలదని శ్రీ మొరార్జీ దేశాయిగారు ఉద్ఘాటించినారు. ఏ పరిస్థితిలో నైనప్పటికిని, దేశరక్షణ విషయములో మనము అత్యంత జాగరూకులమై యుండి మన సైనిక వ్యవస్థను చక్కగా సమీకరించుకొనవలసి యుండును. అందుకొరకు రక్షణ శాఖ మీద యెక్కువ ఖర్చు చేయవలసిన అవశ్యకతను యెవరును కాదనజాలరు.

సివిల్ శాఖలమీద వ్యయములో అవసరమైన పొదుపు చర్యలు తీసికొనవలసి యుండునని గతసంవత్సరపు బజెటు చర్చసందర్భములో సభ్యులు చేసిన ఉద్ఘాటనలనుగూర్చి ఆర్థిక మంత్రిగారుప్రస్తావించుచు, యీ విషయమై తగు శ్రద్ధవహించుట జరుగుచున్నదని చెప్పినారు. ముఖ్యముగా ఉత్పత్తి సాధకములు కానటువంటి శాఖల మీద జరుగుచున్న దుబారా వ్యయమును అరికట్టవలసిన అవశ్యకత సర్వత్రాగుర్తించ బడుచున్నది. కేంద్ర పొదుపు బోర్డు మరియు యితర వ్యయకర్తన సంఘాలు యీ విషయమై జాగ్రత్త వహించుచున్నవని కేంద్ర ఆర్థికమంత్రిగారు ఉద్ఘాటించియున్నారు. వివిధశాఖల మీద జరుగుచున్న ఖర్చులో కొంత పొదుపు సాధ్యముకాగలదని విజ్ఞుల అభిప్రాయమైయున్నది. ఈ పొదుపు సాధింపబడగలదని ఆశించుచున్నాము.

గడచిన సంవత్సరాలలో మన ప్రణాళికల అమలుకొరకు విదేశాలనుండి తగినంత ఆర్థిక సహాయము లభించియున్నది. ఇకముందుకూడ విదేశ సహకారము తగినంతగా నుండగలదని చెప్పవచ్చును. విదేశాలనుండి లభించిన ఋణాలను, వానిమీద వడ్డీలను చెల్లించవలసిన వాయిదాలు కొన్ని సమీపించుచున్నవి. ప్రస్తుతము భారతదేశానికి ప్రపంచ ఆర్థిక రంగములో తగినంత పరపతి కలదు; సకాలములో చెల్లింపు చేయుచున్న ప్రతిష్ఠకూడగలదు. ఈ పరపతిని, యీ ప్రతిష్ఠను కాపాడుకొని విదేశాల ఋణాలను, వడ్డీలను సకాలములో చెల్లించవలసియుండును. ఇప్పటివరకు అమలుచేసిన ప్రణాళికలు లాభాలను ఆర్జించి యీచెల్లింపులను చేయవలసి యుండును. ప్రభుత్వము యీ విషయమై తగు శ్రద్ధ వహించగలదని చెప్పవచ్చును. అంతరంగికముగాకూడ వివిధ ఋణపత్రాలద్వారా ప్రజలనుండి అప్పులు సేకరించుట జరిగినది. ఈ అప్పులలో గూడ కొన్ని చెల్లించవలసిన సమయము సమీపించుచున్నది. ఈ సంవత్సరము ద్రవ్యసేకరణ కొరకు ఒక క్రొత్త పథకము అమలుచేయబడుచున్నది. నూరు మరియు అయిదు రూపాయల విలువగల రెండు విధాలైన బహుమతి బాండ్లను ఏప్రిలునుండి జారీ చేయుట జరుగగలదని ఆర్థిక మంత్రిగారు తెలిపినారు. అయిదు సంవత్సరాల తరువాత యీ సొమ్ము చెల్లించబడగలదు. ఈ అయిదు సంవత్సరాలలో వడ్డీ యేమియును యీయబడదు. కాని మూడునెలల కొకసారి జరుగు బహుమతుల పోటీలలో పాల్గొను అవకాశము యీ బాండ్లను తీసుకొనినవారికి లభించగలదు. పూర్వపు ఋణ సేకరణ ప్రణాళికలవలెనే, యీ ప్రణాళికగూడ విజయవంతమై మన ప్రాజక్టులకు కావలసిన ధనము లభించగలదని ఆశించుచున్నాము. చిన్నమొత్తాల పొదుపుద్వారా రాబోవు సంవత్సరము తొంబదికోట్ల రూపాయలవరకు సేకరించుట జరుగగలదనిఆర్థికమంత్రిగారుఆశించినారు

ఈ బజెటును సిద్ధముచేయుటలో ఆర్థికమంత్రిగారు మిక్కిలి జాగ్రత్తవహించి, వాస్తవిక దృక్పథముతో వ్యవహరించినారని చెప్పవచ్చును. బొంబాయి, మదరాసు నగరాలలోని వర్తకులు స్టాకు ఎక్స్ఛేంజి ప్రతినిధులు యీ బజెటు ప్రతిపాదనలను హర్షించినారు. సాధారణ ప్రజానీకముమీద యీసారి ప్రత్యేకమైన ఆర్థిక భారము యేమియును వేయబడ లేదు. ఆర్థికమంత్రిగారు తెలిపినట్లుగా మనదేశ ఆర్థిక పరిస్థితి క్రొంత బాగుపడుచున్నదని చెప్పవచ్చును. గడచిన కొన్ని సంవత్సరాలలో పెట్టిన పెట్టుబడులు ఫలితాలనుయిచ్చుచున్నవనియు, రాబోవుసంవత్సరాలలో ఉత్పత్తి యితోధికముగా పెరుగగలదని ఆశించుచున్నామనియు ఆర్థిక మంత్రిగారు తెలిపిన అభిప్రాయము ప్రోత్సాహకరముగా నున్నది.

ట్రయిను ప్రమాదంలో 25 మంది మృతి

బేకర్‌స్ఫీల్డు, మార్చి 2

శాన్‌ఫ్రాన్సిస్కో-షికాగో లగ్జరీ ఎక్స్‌ప్రెస్ ట్రయిను పట్టాలుతప్పి పడిపోవడం వలన కనీసం 25 మంది అయినా చనిపోయిఉంటారని అనుమానించబడుతున్నది.

మారిషస్ దీవికి తుఫానువల్ల కల్గిన నష్టం

లండన్, మార్చి 2

క్రితం వారం మారిషస్ దీవులకు తగిలిన తుఫాను దెబ్బవల్ల 31 మంది మరణించారని, 845 మంది గాయపడినారని నికరంగా తేలినది.

విద్యుచ్ఛక్తి రైలింజన్ల ఉత్పత్తి

పచ్చే సంవత్సరం మధ్యవరకు చిత్తరంజన్ ఫ్యాక్టరీలో సాధ్యం

న్యూఢిల్లీ, మార్చి 2

చిత్తరంజన్ లోకోమోటివ్ ఫ్యాక్టరీలో విద్యుచ్ఛక్తితో నడిచే రైలింజను వచ్చే సంవత్సరం మధ్యలో తయారు కాగలదు.

రైల్వేల ఉపమంత్రి పి నవాజ్ ఖాన్ నేడు లోకసభలో ఈ విషయాన్ని తెలిపారు. రామేశ్వర్ తాంతియా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ పి నవాజ్ ఖాన్ పదిడి. సి. ఎలక్ట్రిక్ రైలింజనులకై చిత్తరంజన్ కర్మాగారానికి ఆర్డరు ఇవ్వబడినదని వచ్చే అక్టోబర్ వరకు ఇవి రైల్వేలకు అందజేయబడి ఉపయోగంలోకి తేబడగలవన్నారు. తర్వాత చిత్తరంజన్ కర్మాగారం ఎ. సి. ఎలక్ట్రిక్ రైలింజన్లు ఉత్పత్తి చేయగదు. ఈ ఇంజన్ల తయారీకి అవసరమైన విద్యుత్ పరికరాలు భోపాల్ లోని భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ అందజేస్తుంది, భోపాల్ కర్మాగారం చిత్తరంజన్ కర్మాగారానికి అవసరమైన సామగ్రిని సరఫరా చేయగలిగేవరకు విదేశాలనుండి దిగుమతి చేసుకొనడమవుతుంది.

నెహ్రూ-కృశ్చేవ్, యుల సంప్రదింపులు

కలకత్తా, మార్చి 2

నిన్నరాత్రి రాజభవన్‌లో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ప్రధాని నెహ్రూబర్మారాజకీయ పక్షంయాంటిఫాసిస్టు పీపుల్స్ ఫ్రీడమ్‌లీగ్ నాయకుడు యును సంప్రదించారని తెలుస్తున్నది.

ప్రధానినెహ్రూ ఢిల్లీకి సోవియట్ ప్రధాని కృశ్చేవ్ కాబుల్‌కు ప్రయాణమైనప్పుడు నేటి ఉదయం సాగనంపడానికి దమ్‌దమ్ విమానాశ్రయానికి యునురాగా పి.టి ఐ.ప్రతినిధికిఇచ్చిన ఇంటర్వ్యూలో తాము పరస్పరము సంప్రదించుకొన్నామని తెలిపారు. ఐతే రాజకీయాల చర్చింపలేదన్నారు యును వచ్చే మేనెలలో ప్యారిస్‌లో జరుగనున్న శిఖరాగ్ర సమావేశాన్ని గూర్చి ప్రశ్నించగా అది విజయవంతం కాగలదనే తాము భావిస్తున్నామని అన్నారు.

యును నిన్న భార్య కుమారునితో రంగూన్‌నుండి ఇక్కడికి వచ్చారు. నేటిసాయంత్రం బుద్ధగయకు వెళ్ళుతున్నారు. సారనాథ్ తదితర బుద్ధ క్షేత్రాల వీరు దర్శిస్తారు.

మిగులు రాష్ట్రంలో ఆహార ధాన్యాల కొరత

ద్రవ్యోల్బణ స్థితియే కారణమని శ్రీ ప్రసాదరావు ప్రకటన

హైదరాబాద్, మార్చి 2

వియ్యం విషయములో మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతి చేసుకోవడం గూర్చి ఆలోచించటం రాష్ట్రానికే తలవంపని అఖిల భారత కిసాన్‌సభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రప్రభుత్వ తప్పుడు పంథాయే ఈ పరిస్థితికి కారణమన్నారు వీరు. దేశంలో ద్రవ్యోల్బణ పెచ్చుపెరుగుచున్నదనియు, దాని దుష్పరిణామాన్నుంచి దేశాన్ని కాపాడుటకు ప్రభుత్వం గట్టిచర్యతీసుకోవాలని ఉద్గఘంచారు.

దీనికి ప్రతి చర్యగా ప్రభుత్వమే ఆహార ధాన్యాలను కొని నిల్వచేయాలని అప్పుడుగాని మిల్లర్లు కల్పించిన యిట్టి కృత్రిమ పరిస్థితి నుంచి రైతులకు రక్షణ దొరకదని తెలిపారు. ప్రభుత్వ మీ విషయములో ఉదాసీన రహిత విధానాన్ని అనుసరించాలని కోరారు.

కాలువ నీటి వివాదంపై ఒప్పందం

త్వరలోనే ఇండియా-పాకిస్తాన్‌లమధ్య సాధ్యమని ప్రధాని నెహ్రూ

కలకత్తా, మార్చి 2

కాలువనీటి వివాదంపై ఇండియా-పాకిస్తాన్‌లమధ్య ఒక ఒప్పందం కుదరగలదన్న ఆశాభావాన్ని ప్రధాని నెహ్రూ వ్యక్తం చేశారు.

ఈ ఒప్పందంపై సంతకం పెట్టడానికి మీరు లాహోర్‌కు ఎప్పుడు వెళ్ళుతున్నారు అని ప్రశ్నింపగా శీఘ్రత ఒప్పందమనేది రూపొందనివ్వండి అని పత్రికా ప్రతినిధులకు జవాబిచ్చారు.

కేరళ స్పీకరు పదవి

సీతిసాహెబ్ అభ్యర్థిత్వం

కాలికట్, మార్చి 2

కేరళ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పదవిని లీగ్ అంగీకరించాలా వద్దా అనే అంశాన్ని పరిశీలించుటకు కేరళ ముస్లిం లీగ్ ఏర్పరచిన 16గురు సభ్యుల ఉపసంఘం లీగ్ అభ్యర్థి ఈస్థానాన్ని అంగీకరించడంలో ఎట్టి అభ్యంతరము లేదన్న నిర్ణయాన్ని తీసుకొన్నది. స్పీకర్ పదవికోసం తన అభ్యర్థిగా కె. ఎమ్. సీతిసాహెబ్‌ను నిలబెట్టగలదు.

భారతీయుల జట్టుచే ఎవరెస్టు శిఖరారోహణ

ఏప్రిల్ పౌర్ణమివారంలో ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 2

ఎవరెస్టు శిఖరారోహణకు తొలి భారతీయ బృందాన్ని తీసుకొని వెళ్ళుతున్న బ్రిగేడియర్ జ్ఞాన్ సింగ్ నేడు విమానంలో కాట్మండూకు వెళ్ళాడు. వీరు దార్జిలింగ్ లోని హిమాలయ పర్వతారోహణ శిక్షణ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్. ఈ జట్టులోని మిగతా సభ్యులు త్వరలో వెళ్ళుతున్నారు. జట్టులో ఉన్నవారి సంఖ్య 20, వీరిలో 18 మంది పర్వత శిఖరాన్ని ఆరోహిస్తారు. వీరు ఏప్రిల్ తొలి వారంలో శిఖరారోహణను ప్రారంభిస్తారు.

సిమెంటు నిల్వదార్లు

లైసెన్సులుయిచ్చే పద్ధతి రద్దు

న్యూఢిల్లీ, మార్చి 2

సిమెంటునిలవదార్లకు లైసెన్సులు యిచ్చే పద్ధతిని తక్షణమే రద్దుచేయవలసిందిగా భారతప్రభుత్వం అన్నిరాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యిచ్చినట్లు వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఒక పత్రికాప్రకటనలో తెలియచేసింది. ఈపద్ధతి రద్దుకావడంతో, రాష్ట్రప్రభుత్వాలు అమ్మకానికీ, కొనుగోళ్ళకూ ధరలను నిర్ణయించడంతప్ప, సిమెంటు కంట్రోలుకు సంబంధించి యిక చేయవలసింది ఏమీ ఉండదు.

గిరాకీకంటె మించి సిమెంటు సరఫరా కావడంతో సిమెంటు పంపిణీపై యిదివరకువలె సమగ్రమైన కంట్రోలు పెట్టవలసిన అవసరము తప్పింది. పంపిణీపై కంట్రోలును సడలించడానికి యిదివరకేకొన్ని చర్యలు తీసుకోబడ్డాయి. ఆ చర్యలలో కొన్నియివి:

సిమెంటు ఫ్యాక్టరీల విక్రయపు మండలాలను విస్తృత పరచడం,నిలవదార్ల స్థాయిలో పంపిణీపై కంట్రోలును తొలగించడం, సిమెంటు వాడకానికి సంబంధించిన నిబంధనలను ఉపసంహరించడం మొదలైనవి.

ఆంధ్రసారస్వతమున వేంకట పార్వతీశ్వర కవులయుగం

విజయవాడ సాహిత్యగోష్ఠిలో ప్రసంగాలు

విజయవాడ, మార్చి 2

సరస్వతీ సామ్రాజ్యం మెక్కడ ఆధర్మమున, ఆంధ్ర సారస్వతమున వేంకట పార్వతీశ్వర కవుల యుగమును గూర్చి- సవ్యాఖ్యాన సమాజ భవనమున ఈ మధ్య సాహిత్య గోష్ఠి జరిగినది.

శ్రీ చెరుకువాడ నరసింహంగారిని అధ్యక్షత వహించ వలసినదని కోరుచు అయ్యంకి వేంకట రమణయ్య గారిట్లు చెప్పిరి:-

"కడచిన అర్ధశతాబ్దకాలములో ఒక పాతిక సంవత్సరముల కాలము వేంకట పార్వతీశ్వర కవులయుగమని నిష్కర్షగా చెప్పవచ్చును-అయుగ కర్తలు బాలాంత్రపు వేంకటరావు-ఓలేటి పార్వతీశము అను యువకవులు జంట కవులై, కవిత్వ రంగమున వీర విహారమును జేసిరి. వయస్సునుబట్టి తరతమ విభాగములుగా బాల వాఙ్మయమునకు- వీరు నాందినిపలికి ఉజ్జ్వలములైన పెక్కు గేయములను పాడిరి. వంగ భాషనుండి కథా వైదుష్యమును మాత్రం గైకొని, స్వతంత్ర శక్తినీ నవలలను రచించిరి. వీరి గ్రంథములు చిన్నవి పెద్దవి శాస్త్రీయములుగా నున్నవి- వీరి గ్రంథములు గేయములు ప్రజా సామాన్యము యొక్క హృదయములందు ఒక విశిష్టమైన స్థానమును ఆక్రమించినవని చెప్పిన అతిశయోక్తిగాదు- వీరిద్దరిలో ఓలేటి పార్వతీశంగారు కొద్ది సంవత్సరముల క్రిందటనే స్వర్గస్తులైరి. రెండవవారగు శ్రీ బాలాంత్రపు వేంకటరావుగారికి రెండు నెలల క్రిందటనే ఎనుబది వత్సరముల వయస్సు నిండినది, వారు ఆంధ్రసారస్వత రంగమున చేసిన సృష్టిని స్మరించుకొని మనము ధన్యులమగుటకై ఈ సమావేశమును ఏర్పాటు చేసినాము. ఇట్టి సమావేశమునకు అధ్యక్షత వహించుటకై - ఈ కవులిద్దరి యుగమునకు చెందిన దేశభక్తాగ్రేసరి శ్రీ చెరుకువాడ వేంకట నరసింహంగారు విచేయుట మన భాగ్యము."

అనంతరము శ్రీ చెరుకువాడవేంకట నరసింహం పంతులుగారు అధ్యక్షోపన్యాసమును అధిష్ఠించి ఇట్లు పక్కాడించిరి:-

"శ్రీ కందుకూరి వీరేశలింగం గారు 1896 వ సంవత్సరమున సంస్కరణ విషయమున భావావిషయమున వైజ్ఞానిక రంగోద్యమమును ప్రారంభించి, ఆంధ్రదేశమున కొక మహోజ్జ్వల చరిత్రమును ప్రసాదించిరి. వారి యుద్యమముల యొక్క ఫలితముగా యువకుల యందొక తృష్ణ ఆవిర్భవించింది. పిమ్మట వంగదేశ విభజనోద్యమము వలన కలిగిన స్వాతంత్ర్య పిపాస దేశమునందొక విప్లవమును అన్ని రంగముల యందును కలుగజేసినది- 1909-10 సంలలో బందరులో స్వదేశ సంతను- ఆంధ్రభాషాభివర్ధనీ సంఘమును కొత్తా శ్రీరామశాస్త్రిగారు స్థాపించి, నూతన ఫక్కీని గ్రంథ రచనను ప్రోత్సహించిరి. ఆ గ్రంథమాలయందు నేను ఈశ్వరచంద్ర విద్యాసాగరుని జీవితచరిత్రను వ్రాసితిని- చెన్నా ప్రగడ భానుమూర్తిగారు దేశభక్తిని ఉద్బోధించు "భారత దర్శనము" అను గ్రంథమును వ్రాసిరి. ఇట్లు దేశమునందు కలిగిన నూతన సంచలనము వలన విజ్ఞాన ప్రచారము సర్వతోముఖముగ వెల్లవిరిసినది. అట్టి వెల్లువలో బయలుదేరిన మన వేంకట పార్వతీశ్వర కవులు మహోన్నతమైన స్థానము వహించిరి విద్యాతిని గడించిరి."

ఆచంట జానకీరాం

తర్వాత ఆచంట జానకీరాంగారు ఇట్లు ఉపన్యసించిరి:-

"మన జీవితము జ్ఞాపకాలమయము- కొందరి జీవితములో చివరకు మిగిలేవి జ్ఞాపకాలే కు. వీనిలో కొన్ని మధురమైనవి, కొన్ని మరీ మధురమైనవి. నాలో ఈ మరీ మధురమైన జ్ఞాపకాల తెగలోకి వస్తుంది వేంకట పార్వతీశ కథలను గురించిన నా జ్ఞాపకము.

"సంపెంగ పువ్వును చూచినప్పుడల్లా నాకు వేంకట పార్వతీశ కథలు జ్ఞాపకం వస్తాయి. నా తొమ్మిదవ యేట నేను సంపెంగ పువ్వునుగురించి చదివాను- పరిమళ భరితమైన ఒక సంపెంగ తోటలో గోడపైకి అల్లుకుపోయిన సంపెంగ తీగను ఆసరా చేసుకుని ఒక పదేళ్ళ కుర్రవాడు నిలుచుని ఉంటాడు. గోడ అవతల, అట్లాగే, సంపెంగను ఆనుకుని ఉంటుంది అతని ప్రియురాలు ఎనిమిదేళ్ళ అమ్మాయి, అతనితో ముద్దుగా ముచ్చటిస్తూ- ఆ అమ్మాయి కాస్త పొట్టిదో ఏమో; అబ్బాయి అంటాడు, ఆమెతో: "నీవు ఆ పైకొమ్మను అందుకుని నీ కాలి బొటనవ్రేలిపై నిలచావంటే నీ పెదవులు నాందుతవి, అప్పుడు మనము ఒకరికొకరు ముద్దు పెట్టుకోవచ్చును" అని. ఆ అమ్మాయి అట్లాగే చేస్తుంది. ఆ అమాయిక హృదయాలు కలిసిపోతాయి ఆ తీరున.

మాటలలో చిత్రించిన ఈ అందమైన బొమ్మనూ, ఆ సందర్భంలో పువ్వులు చేసిన సంపెంగ పువ్వు వర్ణనా, అలా నిలిచి పోయాయి నా హృదయంలో. ఎనిమిదేళ్ళ అమ్మాయి సంపెంగ కొమ్మ ఆసరాగా వేలి బొటనవ్రేలిపైన నిలచి గోడ అవతలనిలచునివెనకోసము తహతహలాడుతున్న పదేళ్ళ ప్రియుని ముద్దు పెట్టుకుంటున్న చిత్రమును. ఈ వర్ణన నేను 1912 లో చదివాను వేంకట పార్వతీశ కవుల "ప్రమదావనము" అనే నవలలో.

మరోమాట. నా ఇన్నేళ్ళ (60) జీవితంలోను నేను ఎంతో వ్రాశాను- రేడియో కోసమూ, పత్రికల కోసమూ, ముఖ్యంగా నాకోసమూ! నాకథలలోను నా వ్యాసాలలోను నాటికలలోను ప్రేమ అనే మాట లేకుండా నుండదు పంక్తులు నడవవు- అంటూరు నా స్నేహితులు-బహుశా రోపణగా- ఇది నిజమే. ఆఖరుకు యుద్ధపు రోజులలో కూడా, నేను వ్రాసిన రచనలు మాత్రము ప్రేమను గురించే ఉండేవి- ఈ ప్రేమ అనేమాట నేను నేర్చుకున్నది. వేంకట పార్వతీశ్వరుల ఆ "ప్రమదావనము" పుస్తకమునుంచే- ఆ నవలను నాందిగా వారు "ప్రేమమున లోకముదయించెనేమో" అంటూ అందమైన గీతమ్మాలిక వ్రాశారు. ఆ రోజులలో నాకు ఆ పంక్తులు చాలా నచ్చినవి. ఇప్పుడు ఆమాటలు జ్ఞాపకములేవు అన్ని. కాని అందలి భావాన్ని పూర్తిగా నిజము చేసుకున్నాను, నేను నా జీవితములో. అందువల్ల ప్రేమను గురించిన ఊహ వచ్చినప్పుడల్లా వేంకట పార్వతీశ కవులు జ్ఞాపకం వస్తూంటారు నాకు.

"పూజ్యులు ఆచంట వేంకటరాయ సాంఖ్యాయన శర్మగారికి "ఏకాంత సేవ"ను పరిచయం చేసినఖ్యాతి నాది. వేంకట పార్వతీశ కవులు రచించిన ఈ పుస్తకము మా భావనాకి చ్చారు 1923 లో. "ఇదేదో పుస్తకము నాకు అర్థము అగుటలేదు. నీకు అర్థమవుతుందేమో, నీవు కవివిగనుక" అని అంటూ. నేను వెంటనే ఆ పుస్తకాన్ని చూడలేదు. గాని కొన్నాళ్ళ తర్వాత స్నేహితుడు తెలికిచర్ల కృష్ణమూర్తి వల్లించిన అద్భుతమైన గీతములను విని అవి ఎక్కడివని ప్రశ్నింపగా, అతడు చెప్పాడు వేంకట పార్వతీశ కవుల "ఏకాంత సేవ"లోనివని. నేను నావద్ద దాచుకున్న పుస్తకం అతనికి చూపి పుస్తకమంతా చదివించుకొన్నాను అతనిచేత- రూపాయిన్నర ఖరీదైన ఆ పుస్తకాన్ని మద్రాసుపంపి పన్నెండు రూపాయలు కర్చుచేసి చక్కని బైండు కట్టించాను ఆ పుస్తకానికి- అంత ఇష్టమైనదినాకు "ఏకాంతసేవ" అందుచేతనే, పార్వతీపురంతో కృష్ణమూర్తి, మా బావ మల్లవరపు వేంకట కృష్ణారావు నేనూ శ్రీ ఆచంట వేంకటరాయ సాంఖ్యాయన శర్మగారిని కలసికొనినప్పుడు. అచట వారితోనూ జనమంచి శేషాద్రిశర కవితోను జరిగిన సాహిత్యగోష్ఠిలో. భావ కవిత్వాన్ని గురించి చెపుతూ వారిద్దరికీ "ఏకాంత సేవ"సుగురించి పరిచయంచేశానునేను. కృష్ణమూర్తి ఆ గ్రంథాన్ని చదివి వినిపించాడు. తదుపరి జరిగిన సాహితీ చర్చలో సాంఖ్యాయన శర్మగారు ఏకాంతసేవను చాల ఎక్కువగా పొగుడుతూ భావకవిత్వ విముఖులయిన శేషాద్రిశర్మను వారి అభిప్రాయాన్ని మార్చుకోక తప్పదు అన్నారు. తరువాత మరోపర్యాయం, సాంఖ్యాయన శర్మ విజయనగరం వచ్చినప్పుడు నాకు కబురుచేసి తెలికిచర్ల కృష్ణమూర్తి చేత "ఏకాంతసేవ"ను మళ్ళా చదివించుకొని ఆనందించారు.

నా ఉద్దేశ్యంలో "ఏకాంతసేవ" ఒక గొప్ప కావ్యము- దేవులపల్లి కృష్ణశాస్త్రి చెప్పినట్లు ఈ కావ్యము "భాగవతము"వలె రసాప్లావితమగునది- నేను ఒకసారి ఇలా అన్నాను కూడా: నా ఇన్నేళ్ళ జీవితంలోనూ ఎన్నిపేజీలు పుస్తకాలో చదివాను, ఇంగ్లీషులోను తెలుగులోనూ- కానీ అవన్నీ ఒక ఎత్తూ- ఆనాడు నేను చదివి అనుభవించిన ఏకాంతసేవ ఒకఎత్తు" అని."రేడియో వచ్చాక "ఏకాంతసేవ"కు చాలా ప్రచారమియ్యగలిగాము. ఆ కవులలోని సాహిత్య విశిష్టతను ప్రకటించడమే గాకుండా, సంగీత నాటికగా కూడా ప్రదర్శించాము. అనేక పర్యాయాలు. ఆ కావ్యంలో గొప్ప నాటకీయతకూడా ఉన్నది; అతి పవిత్రమైన ప్రేమ గొప్పగా వర్ణితమైఉన్నది. అంతేకాక ఆత్మా పరమాత్మల పరస్పర సంబంధము ప్రేయసీ ప్రియుల పరమప్రేమ బంధముగా వర్ణించి కృతకృత్యులయ్యారు కవులు. నవరస భరితమైనది ఆ కావ్యము.

నా జీవితాన్నే ఎంతోగా ఆవహించాయి ఏకాంతసేవలోని ఉన్నత భావాలు.

"సంపెంగ పువ్వుచూచినప్పుడల్లా వెంకట పార్వతీశ్వరకవులు నాకుజ్ఞాపకం వస్తారు. ప్రేమ అనేమాట వినినప్పుడల్లా వారు నాకు జ్ఞాపకంవస్తారు. నా శేష జీవితమంతా ఈ రెండు మాటలతో మిళితమై ఉంటుంది వెంకట పార్వతీశ్వర కవులను గురించిన నా జ్ఞాపకము."

జమ్మల మడక మాధవరామశర్మ

పిమ్మట మహామహోపాధ్యాయ జమ్మలమడక మాధవరామశర్మగారిట్లు పలికిరి:

"అందరి గ్రంథాలుచదివి వానివలన వివేకం సంపాదించడానికి యత్నించే స్వభావంవల్ల నేను ఎవరి ప్రభావమును పైన వేసికొనలేదు. ఏ తెలుగు కవి వి ఏ సంస్కృత రచయితకానినన్ను ఆవరించు తున్నాడని నేను ఎన్నడూ అనుకోలేదు. ఈ రీతిగతులకు అందరూ సహకరిస్తున్నారని నేను అనుకుంటాను. శ్రీ వేంకట పార్వతీశ్వర కవులుతమకవిత్వంతో నాకుకొంతఆసక్తి కలుగజేశారు. భావోత్తేజనం జరిగ్గారు.

[నాల్గవ పేజీ చూడుడు.]

3వ ప్రణాళికలో ఆహారధాన్యాల అధికోత్పత్తి

అదనముగా 20 మిలియన్ లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం

బొంబాయి, మార్చి 2

మూడవ ప్రణాళికాకాలంలో అధికాహారోత్పత్తి సాధనకై దాదాపు 20 మిలియిన్ ఎకరాల భూమికి అదనంగా నీటిపారుదల సౌకర్యం కల్పించబడగలదు.

భారత ప్రభుత్వ అగ్రికల్చరల్ కమిషనర్ డాక్టర్ ఎస్. పటేల్ ఈ అంశాన్ని ఇక్కడ వెల్లడి చేశారు. మూడవ పణాళికాంతంవరకు 110 మిలియన్‌ల ఆహార ధాన్యాల పండించాలన్న లక్ష్యాన్ని సాధించుటకై పెక్కు అభివృద్ధికర పద్ధతులు వ్యవసాయంలో ప్రవేశ పెట్టబడగలవని రెండవ ప్రణాళికకన్నా మూడవ ప్రణాళిక లక్ష్యం 35 మిలియన్ టన్నులు అధికమని డాక్టర్ పటేల్ అన్నారు. క్రొత్త ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించడానికి 250 కోట్లరూపాయలు ఖర్చుచేయబడగలవని ఇప్పుడు మన దేశంలో ఉత్పత్తి చేయబడే రసాయనిక ఎరువులు మన అవసరాలలో సగభాగం మాత్రమే పూర్తి చేయగలుగుతున్నాయని మూడవ ప్రణాళికలో ఎరువుల ఉత్పత్తి ఐదింతల పెరుగగలదని వివరించారు.

రష్యన్ సాంకేతిక నిపుణులు

భారత కమ్యూనిస్టుపార్టీకి విరాళాలు

న్యూఢిల్లీ, మార్చి 2

భిలాయి ఉక్కు కర్మాగారంలో పనిచేసే రష్యన్ సాంకేతిక న

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ కర్వంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మార్చి 2
(వల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు బియ్యం	61-8-0 62-12-0
వెంబర్లు కొ॥	63-12-0 65-8-0
సాంబర్లు పా॥	
కొత్తసాంబర్లు	66-0-0 73-0-0
నూకలు	35-0-0 43-2-0
కరంగల్ సాం. పా॥	87-0-0 89-0-0
కందులుపెద్దవి కొ॥	54-0-0 58-0-0
కందులుచిన్నవికొ॥	45-0-0 43-0-0
మినుములు	53-0-0 54-14-0
పెసగలు	46-0-0 47-0-0
తెల్లం	54-0-0 63-0-0
పెసళ్ళు కొ॥	48-0-0 54-0-0
తెల్లజొన్నలు	43-0-0 46-0-0
పచ్చ జొన్నలు	40-0-0 43-0-0
మిరపకాయలు	170-0-0 265-0-0
పసుపు	102-0-0 104-0-0
ఉల్లిగడ్డ కొ॥	13-0-0 21-0-0
చింతపండు కొ॥	68-0-0 107-0-0
నల్లపులువలు	37-4-0 38-8-0
తెల్లనువ్వులు	97-0-0 111-0-0
పల్లలు	41-0-0 42-0-0
పెద్ద కందిపప్పు	78-0-0 80-8-0
చిన్న కందిపప్పు	65-0-0 68-0-0
సెనగపప్పు	57-0-0 58-0-0
పెసరపప్పు	67-0-0 70-0-0
మినుప పప్పు	70-8-0 73-0-0
ఆముదాలు	69-0-0 69-14-0
లంకపిండి	49-0-0 50-8-0
ఇలాతికాయ చి॥	71-0-0 73-0-0
యెర్రి నువ్వులు	99-0-0 102-0-0
యెర్రి బొబ్బర్లు	48-0-0 52-0-0
(12 శేర్ల మణుగు)	
అల్లం	7-0-0 8-14-0
యెల్లిగడ్డ	5-0-0 6-8-0
పల్లుగూనె	19-2-0
ఆలుగడ్డ	3-8-0 4-0-0

ఈప్రకారం ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

పర్కింగ్ జర్నలిస్టుల ఇండియన్ ఫెడరేషన్

కొత్తఢిల్లీ, మార్చి 2

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల వార్షిక సభ పాట్నాలో ఈ నెల 26, 27, 28 తేదీలలో కేసరి (పూనా)కు చెందిన ఎమ్.వి.సాసే అధ్యక్షతన జరుగుతుంది.

అమ్మకంపన్ను హెచ్చింపునకు నిరసన

గుంటూరు, మార్చి 2

అమ్మకం పన్ను అధికంచేసినందుకు నిరసనగా ఫిబ్రవరి 28 న గుంటూరులోని 88 మాంసపు దుకాణాలు హర్తాలు చేసినవి.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

1960 మార్చి 4 శుక్రవారం

ఉ॥ * 6-30 సుప్రభాత్ (ఎ.ఆర్), 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 టి.టి. సీత, 7-40 గాంధీచర్చ, 8-00 అం.వా, 8-15 హిం-వా, 8-30 ప్రభావతి ముజిఫ్: ఖయాల్ లలిత్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ * 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1-00 స్త్రీ సంసార్ (హిందీ), 1-30 సుశీలా వ్యాపారి: గీత్, భజన్, 1-50 తె.వా, 2-00 వీణ: నిలయవిద్వాంసుడు, 2-10 ఉ.వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే), 4-15 ప్రసార సమాప్తి.

సా॥ * 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మిక్సస్తు నాటిక(ఉర్దూ), 6-45 ప్రసార్ గీత్(ఎ-8), 7-00 తె.వా, 7-15 గాంధీ చర్చ (హిందీ), 7-30 మద్రాసు వలె, 9-00 అం.వా 9-15 ఉ.వా, 9-30 విజయవాడ వలె, 9-45 సుశీలా వ్యాపారి: గీత్, భజన్, 10-00 ప్రభావతీ ముజిఫ్: ఖయాల్ లలిత్, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

43.02 మి (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥* 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 టి.టి. సీత, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వీణ: నిలయ విద్వాంసుడు, 2-20 పాకాల సావిత్రి రేని, 2-50 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4983 కిలోసై)

సా॥* 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 లలిత్ సంగీత్. 9-30 హైదరాబాద్ ఎ వలె. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మి (840 కిలోసై)

ఉ॥ * 6-30 శుభోదయం, 6-35 వాద్యసంగీతం, 6-40భక్తిరంజని(హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె, 7-40 గాంధీ చర్చ, 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

11-00 మాధ్యమిక పాఠశాలలకు, 11-30 ప్రసార సమాప్తి

మ॥ * 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 శిష్టాంత్రిహ్మాయ్యశాస్త్రి, వయొలిన్, 1-30 పి.జె. పట్టమ్మాళ్ (8), 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మద్రాసు వలె, 9-00 అం.వా, 9-15 ఎఐఆర్ వాద్య బృందం, 9-30 పండుగకు పుట్టింటికి నాటిక రచన: శిష్టాలన్నపూర్ణ,9-45శిష్టబ్రహ్మాయ్యశాస్త్రి:వయొలిన్, 10-30వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కాబుల్‌కు క్రుశ్చేవ్ ప్రయాణం

కలకత్తా, మార్చి 2

కలకత్తా నగరంలో ఇరువదిగంటలు ఉన్నతర్వాత నియటు ప్రధాని క్రుశ్చేవ్ నేటిఉదయము కాబుల్‌కు వెళ్ళిపోయాను. విమానాశ్రయంవద్ద వీరికి ప్రధాని నెహ్రూ బర్మా నాయకుడు యును పశ్చిమ బెంగాల్ గవర్నరు పద్మజానాయుడు ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి.రాయ్ వీడ్కోలు ఇచ్చారు.

హిందూ మతాదాయాల నిర్వహణ

అయిదుగురు సభ్యులతో విచారణ సంఘం నియామకం

న్యూఢిల్లీ, మార్చి 2

భారతదేశం అంతటా హిందూ పబ్లిక్ మతాదాయాలు సక్రమంగా మరింత కట్టుదిట్టంగాను నిర్వహించబడేట్టు చూడడానికి కేంద్ర ప్రభుత్వం తగు శాసనాలు చేయడం, యితర చర్యలు తీసుకోవడం ఎంతవరకువాంఛనీయం అనే విషయమై భారత ప్రభుత్వం కొంతకాలంగా పరిశీలన జరుపుతోందనీ యీ సందర్భంలో యీ మతాదాయాలకు సంబంధించిన కొన్ని విషయాలను ముందు ఒక కమిషను శ్రద్ధగా పరిశీలించడం అవసరం అని భావించబడిందనీ న్యాయమంత్రిత్వశాఖ ఒకపత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది: ఈ విషయంలో అవసరమైన విచారణలుచేసి ప్రభుత్వానికి సిఫార్సులుచేసే నిమిత్తం డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యరు అధ్యక్షులుగానూ, అలహాబాదు హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి, శ్రీ శంకర్‌శరణ్, పాట్నా అడ్వొకేటు జనరల్ శ్రీ మహావీర్ ప్రసాద్, భారత సాధు సమాజ్ జనరల్ కార్యదర్శి స్వామి హరినారాయణానంద్, హిందూమతాదాయాలబోర్డు-మద్రాసు, రిటైర్డు కమిషనరు శ్రీ పి. కామేశ్వరరావు, సభ్యులుగాను కమిషనును నియమించడానికిభారత ప్రభుత్వంనిశ్చయించింది.

కమిషను విచారించవలసిన అంశాలు యివి:-

1. హిందూ మతాదాయాల వ్యవస్థను స్థూలంగా పరిశీలించి, వీటిలో ఏ తరగతుల మతాదాయాలను పబ్లిక్ మతాదాయాలుగా పరిగణించాలో సిఫార్సు చేయడం.

2. హిందూ పబ్లిక్ మతాదాయాలు ఏ విధంగా నిర్వహించబడుతున్నాయో దర్యాప్తుచేసి వాటిసక్రమ నిర్వహణకూ, యితరవుల సద్వినియోగానికీ తగు విధానాలను సిఫార్సు చేయడం.

3. హిందూ పబ్లిక్ మతాదాయాలకు సంబంధించిన సదుపులకు ఉద్యోగులు వారసత్వం ప్రకారమో, నియామకం ప్రకారమో యితర విధాలుగానో నియోగితులవుతున్నారో ముఖ్యంగా దర్యాప్తు చేయాలి.

4. ఆ పదవులకు ఉద్యోగులను ఎంపికనేరీతి సంతృప్తికరంగా వుందో లేదో పరిశీలించడం అలాలేని పక్షంలో దానిని బాగుచేసేందుకు పద్ధతులు సూచించడం.

5. పైన పేర్కొన్న విషయాలతో సంబంధంగలమరే విషయానైనా ఈ కమిషను దర్యాప్తు చేయాలనుకుంటే దానిని గురించికూడా దర్యాప్తు జరిపి, నివేదించడం.

1960 మార్చి మొదటి వారంనుంచి యీ కమిషను పనిప్రారంభిస్తుంది. 1960 సెప్టెంబరు 30 నాటికి యీ కమిషను కేంద్ర ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పిస్తుంది.

కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖలో శాసనాల విభాగంలో ప్రత్యేక డ్యూటీ ఆఫీసరుగా పనిచేస్తున్న శ్రీ ఎన్. పి. సేన్, యీ కమిషనుకు కార్యదర్శిగా పనిచేస్తారు.

1952వ సంవత్సరపు విచారణ సంఘాల చట్టంక్రింద విచారణ సంఘానికుండే అధికారాలన్నీ యీ కమిషనుకు వుంటాయి. ఆ చట్టంలో మూడవ సెక్షన్ క్రింద యీ కమిషనును నియమిస్తున్నారు.

పంటలు-పశువుల భీమా ప్రతిపాదన

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని శాసనసభలో వ్యవసాయ మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 2

పంటలు మరియు పశువుల ఇన్స్యూరెన్సును ప్రవేశపెట్టేప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాలసమయంలో వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రాసుచంద్రారెడ్డి గారు తెలిపారు.

వరదలు మరియు కాటకాలకు గురిఅయ్యే ప్రాంతాలలో తొలుత యీ స్కీముప్రవేశపెట్టబడగలదని ఇందుకు సంబంధించిన ప్రాథమిక అంశాలు గూర్చి ఆయా శాఖల అధిపతులతో సంప్రతించడం జరుగుతున్నదని వీరు వివరించారు.

గతసంవత్సరం ఎ.ఐ.సి.సి. సమావేశ సందర్భముగా ఇక్కడికి వచ్చిన వి.ఐ.పి.లకై ప్రభుత్వం 5522 రూపాయలు ఖర్చుచేసినదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలిపారు.

ఆంధ్ర ప్రాంతంలో వలె రాజకీయ బాధితులకు భూములు అలాట్‌చేసే స్కీము తెలంగాణా ప్రాంతంలో ఏదీ లేదని ఒకప్రశ్నకు ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి సమాధానమిచ్చారు. ఈ ఆంధ్ర స్కీమును తెలంగాణా ప్రాంతానికి విస్తరింపచేసే ఉద్దేశం గూడా ప్రభుత్వానికి యేమీ లేదన్నారు. ఈస్కీమువలన రాజకీయ బాధితులకు అధికంగా లాభించేది ఏదీ లేదనీ, అదిగాక పన్నెండు సంవత్సరాల కాలం గడిచిన తర్వాత ఈ నాడు రాజకీయ బాధితులలో అర్హమయిన కేసులేవో నిర్ణయించడం సులభతరం కాదని శ్రీ రెడ్డి గారు వివరించారు.

శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వము ఇంతవరకు 1232 ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల స్వాధీనం చేసుకొన్నదని విద్యా మంత్రి శ్రీ ఎస్.వి.పి. పట్టాభి రామారావు గారు తెలిపారు. ఇంకా 23 ఎలిమెంటరీ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనము చేసుకోవలసి ఉన్నది. ప్రభుత్వము స్వాధీనము చేసుకున్న ఎలిమెంటరీ పాఠశాలలకు ఉపాధ్యాయుల రిక్రూట్ చేసుకోడానికి కొన్ని నిబంధనలను ప్రభుత్వము సూచించలేదని ఈ మంత్రి అన్నారు. సెప్టెంబర్ 30 వ తేదీవరకు ఆంధ్రలో జాతీయం చేయబడిన ఎలిమెంటరీపాఠశాలలందు అదనంగా అధ్యాపకబృందము నియామకానికై రు. 106472 ప్రభుత్వంఖర్చుచేసినదని విద్యామంత్రి పేర్కొన్నారు.

ఖూకంపాల వలన కలిగిన నష్టాలు

ఇటీవలి సంవత్సరాలకు సంబంధించిన కొన్ని వివరాలు

లండన్, మార్చి 2

1957లో జరిగిన రెండు భూకంపాలలో ప్రర్షియాలో 3 వేలమంది మరణించారు. 1935 లో ప॥ పాకిస్తాన్‌లో భూమి ప్రకంపన వలన 25 వేలమంది చనిపోయారు. తర్వాత ఐదు సంవత్సరాలకు టర్కీలోవచ్చిన భూకంపంలో 30 వేలమంది మృత్యువాత పడినారు.

1924 లో జపాన్‌లో ఘోరమైన భూకంపం సంభవించి 99 వేలమంది చనిపోయారు. 43 వేలమంది ఏమైపోయారో జాడ తెలియలేదు. 1755 లోను ఆతర్వాత 1906 లోను భూకంపాల వలన లిస్బన్‌కు చాలానష్టం కలిగింది. అనగా 15 వేలమంది చనిపోయారు. క్రితం సంవత్సరం దక్షిణ పెరూలో భూమి కంపించడం వలన 60 మంది చనిపోయారు.

జాతీయ పొదుపుఉద్యమం

హైదరాబాద్, మార్చి 2

ఈసంవత్సరం హైద్రాబాదులో జరిగిన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో జాతీయ పొదుపు ఉద్యమానికి చెందిన స్టాలుఒకటి తెరువబడింది. పెట్టుబడిదారులకు అతుణానే జాతీయ పరిణామశీలపొదుపుపత్రాలనుఅందించే సదుపాయం కోసము ఒక పోస్టాఫీసు కౌంటర్ కూడ యేర్పాటుచేయబడినది. రెవిన్యూ బోర్డు సాంస్కృతిక సంఘానికి చెందిన 40 మంది వాలంటీర్లు ప్రదర్శన ఆవరణలో ఈఉద్యమం గురించి ప్రచారం చేశారు. ప్రదర్శన కొనసాగిన 40 రోజులలోనూ పెట్టుబడుల ద్వారా 5 లక్షల రూపాయలు సేకరించబడినాయి. ఈస్టాలుకు ప్రదర్శన నిర్వాహకులు ఒక పతకాన్ని బహూకరించటంతో పాటు జాతీయ పొదుపు ఉద్యమం వ్యాప్తికి ప్రచారానికి ఏ తరగతికి చెందిన ఒక కప్పును కూడ ఇచ్చారు.

వడ్డీలేని అయిదేళ్ళ బహుమతి బాండులు

రూ. 100, రూ. 5 లూ విలువైనవి

న్యూఢిల్లీ, మార్చి 2

వడ్డీలేని అయిదేళ్ళ బహుమతి బాండు (1965) లు 1960 ఏప్రిల్ మొదటి వారం నుంచీ జారీచేయబడుతాయని భారత ప్రభుత్వం ప్రకటించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలో ఆర్థిక వ్యవహారాలశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. అందులో యింకా యీ వివరాలున్నాయి:

1. బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, నాగపూరులలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను.

2. ప్రభుత్వ ట్రెజరీ వ్యాపారం సాగిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు బ్రాంచీలలోను.

3. దేశంలో పైన పేర్కొన్న బ్యాంక్ కార్యాలయాలు లేనిచోట్ల ట్రెజరీలూ, సబ్ ట్రెజరీలలోను.

4. అన్ని హెడ్ పోస్టాఫీసులలోనూ, డిపార్టుమెంటల్ సబ్ పోస్టాఫీసులలోనూ యివి విక్రయించబడతాయి.

1965 ఏప్రిల్ 1 వ తేదీన వాటిని డిమ్యాట్‌గా మార్చుకోవచ్చును.

ఇవి బేరర్ బాండులు. రూ. 100 లూ,రూ.5 లూ విలువైనవి. వాటిపై వడ్డీ వుండదు. మూడు నెలలకొకసారి అంటే సాలీనా జూన్ 1, సెప్టెంబరు1, డిసెంబరు 1, మార్చి 1 తేదీలలో లాటరీ వేస్తారు. మొదటి లాటరీ 1960 సెప్టెంబరు 1 వ తేదీన తీస్తారు. ఈ బాండుల ప్రతి పరంపరకూ ప్రత్యేకంగా భారత ప్రభుత్వం పర్యవేక్షణ క్రింద లాటరీలు తీస్తారు.

ప్రతి పాదంలోనూ వంద రూపాయల బాండులు లాటరీలో బహుమతులు పొందినవారికి మొత్తం రూ. 92 వేల విలువైన 40 బహుమతులిస్తారు. అయిదు రూపాయల బాండుల లాటరీలో రూ. 46 వేల విలువైన మొత్తం 278 బహుమతులిస్తారు. ప్రతిసారి కోటి రూపాయల విలువైన లక్ష రూ. 100 ల బాండులూ, రూ. 50 లక్షల విలువైన పదిలక్షల రూ. 5 ల బాండులూ జారీచేస్తారు. బాండును అమ్మిన నెలకు రెండు నెలల అనంతరం తీసే లాటరీలో ఆ బాండును లెక్కలోకి తీసుకుంటారు.

ఒక్కొక్క పరంపరలో యిచ్చే బహుమతులూ, వాటి విలువలూ క్రింద పొందుపరచబడ్డాయి.

రూ. 100 ల బాండుల ఒక్కొక్క పరంపరకూ.

రూ. 25 వేలు ఒక బహుమతి రూ. 25,000, రూ. 10 వేలు రెండు బహుమతులు రూ. 20,000, రూ. 5 వేలు అయిదు బహుమతులు రూ. 25,000, రూ. 10 వందలు పన్నెండు బహుమతులు రూ. 12,000, రూ. 5 వందలు ఇరవై బహుమతులు రూ. 10,000. మూడు నెలలకొకసారి జారీచేసే ప్రతి లక్ష బాండులలోనూ బహుమతి ధనం రూ. 92,000. రూ. 5 ల బాండుల ఒక్కొక్క పరంపరకూ రూ. 7,500 ఒక బహుమతి రూ. 7,500, రూ. 2,500 రెండు బహుమతులు రూ. 5,000, రూ. 1,000 పదిబహుమతులు రూ. 10,000, రూ. 500 ఇరవైబహుమతులు రూ. 10,000 రూ. 100 25 బహుమతులు రూ. 2,500, రూ. 50 220 బహుమతులు రూ. 11,000. మూడు నెలలకొకసారి జారీచేసే పదిలక్షల బాండులలోనూ బహుమతి ధనం రు. 46,000.

కలకత్తా విశ్వవిద్యాలయం

కృశ్చేవ్‌చే 400 గ్రంథాల బహూకరణ

కలకత్తా, మార్చి 2

కలకత్తా విశ్వవిద్యాలయగ్రంథాలయానికి నాల్గువందల రష్యన్ ఇంగ్లీషు బెంగాలీ పుస్తకాలను సోవియట్ యూనియన్ బహూకరించినది. ఈసందర్భంగా కృశ్చేవ్ వ్రాసిలేఖను సోవియట్ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ఎన్.ఎ. మిఖాలోవ్ కలకత్తా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ చక్రవర్తికి అందచేశారు.

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఈ లేఖలో రవీంద్రనాథ ఠాగూర్ లాంటి గొప్పకవిని గన్న కలకత్తా నగరానికి ఉజ్జ్వలచరిత్రకలదని సోవియట్ యూనియన్ బహూకరిస్తున్న ఈగ్రంథాలు ఉభయదేశాలమైత్రీ చిహ్నంగా ఉండగలవని రాశారు.

నౌకా వ్యాపారం విషయములో మెట్రిక్ పద్ధతి

విశాఖపట్టణం, మద్రాసు, ఇతర ప్రధాన రేవులలో అమలు

న్యూఢిల్లీ, మార్చి 2

విశాఖపట్టణం, మద్రాసు, కొచ్చిన్ బొంబాయి, కలకత్తా, కాండ్లా-యీ ప్రధానరేవు పట్టణాలలో, నౌకా వాణిజ్య విషయములో సుంకాలకీ, కొలతలకీ మెట్రిక్ పద్ధతి వర్తింపచేయాలని ఇండియా ప్రభుత్వము నిర్ణయించారు. ఈవిషయం ఈవేళ వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనద్వారా తెలియచేశారు. ఈపద్ధతి 1960 ఆగస్టునుంచి అమలులోకి వస్తుందనీ, ఖచ్చితంగా అమలులోకివచ్చే తేదీ తరువాత ప్రకటిస్తామని యీపత్రికా ప్రకటనలో వివరించారు.

కేంద్రఎక్సైజు సుంకాల విషయములోనూ,కస్టమ్సు సుంకాలువసూలు చేయడం విషయంలోను జరిగే మార్పుకి అనుగుణంగా వుండేందుకుగాను ఇప్పుడిలా మెట్రిక్‌పద్ధతి అమలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించారు.

అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రజాసహకారం

ప్రధానమంత్రి సందేశం

న్యూఢిల్లీ, మార్చి 2

"నిజాని పెద్దవేమి, చిన్నవేమి, అన్ని ప్రాజెక్టులకూ ప్రజలసానుభూతి సహకారాలను సాధించేందుకు మనం కృషిచేయాలి.అట్టిసహకారం వుంటేనే సంపూర్ణ విజయం సిద్ధిస్తుంది" అని ప్రధానమంత్రి, శ్రీజవహర్ లాల్ నెహ్రూ విద్యుత్తు, నదీలోయప్రాజెక్టుల సమాచార పత్రిక ప్రత్యేక సంచికకు శుభాకాంక్షలసందేశం పంపూతూ పేర్కొన్నారు.

ఆయన సందేశంయది: "విద్యుత్తు' నదీలోయ ప్రాజెక్టుల సమాచార పత్రిక మద్రాసులోని కుంచా ప్రాజెక్టుకు సంబంధించి తీసుకువస్తున్న ప్రత్యేక సంచికకు నా శుభాకాంక్షలు. ఈప్రాజెక్టుకు ఎంతో ప్రాముఖ్యము వుంది. ఈప్రాజెక్టుకు సంబంధించిన వివిధ హంశాలు ప్రజలకు తెలియబరచడం ముదావహం. నిజానికి, పెద్దవేమి, చిన్నవేమి, అన్ని ప్రాజెక్టులకూ ప్రజల సానుభూతి, సహకారాలను సాధించేందుకు మనము కృషి చేయాలి. అట్టిసహకారము వుంటేనే సంపూర్ణ విజయం సిద్ధిస్తుంది.

సందంపూడి పంచాయతీ ప్రసిడెంటు శ్రీ వల్లమాని కామేశ్వరరావు పుత్రిక చి॥ సౌ॥ సుబ్బలక్ష్మికి, కర్రా అన్నాజీరావు గారి పుత్రుడు చి॥ సత్యనారాయణ మూర్తికి వివాహము జరిగినది. మంత్రి శ్రీ పళ్ళంరాజు ప్రభృతులు సందేశాలు పంపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదార్ల శాఖ

చిట్ బెండరు ప్రకటన

1960-61 వ సంవత్సరంలో ప్రభుత్వం బోర్డు మెయింటెనెన్స్ పనులకుగాను టెండర్లను కర్నూలులోని రహదార్ల శాఖ స్పెషల్ డివిజను డివిజనల్ ఇంజనీరుకు తమ కార్యాలయంలో 1960 మార్చి 17 వ తేదీ సాయంత్రం 3 గం॥ ల వరకు స్వీకరిస్తారు.

టెండరు పత్రాలను, కిట్టు ఒకటికి రూ. 5-10 న. పై. ల చొప్పున కర్నూలు రహదార్ల శాఖ డివిజనల్ ఇంజనీరు పేర "Highways Suspense III Other Remittance" అను పద్దు తెల్లించి చలాను పొంది దానిని డివిజనల్ ఇంజనీరు కార్యాలయంలో దాఖలుచేసి, మేనేజరు పద్దు నుండి పొందవచ్చును. ఇవి 10-3-1960 న తేదీనుంచి 16-3-60 వ తేదీ వరకు అన్ని పనిరోజులలోను ఆఫీసు వేళలలో లభింపచేయబడతాయి. ఈ రుసుమ్ము వాపసు ఇవ్వబడదు.

పనుల జాబితా, ధరావర్తు సొమ్ము మరి పూర్తిచేయవలసిన కాలము మొదలైన వివరాలను యీ డివిజను కార్యాలయం నోటీసు బోర్డు నుంచి కానీ లేదా యీ డివిజనులోని అసిస్టెంటు ఇంజనీర్లు, సూపర్ వైజర్ల కార్యాలయాల నోటీసుబోర్డులనుండి కానీ తెలుసుకొనవచ్చును.

టెండర్లు అదే రోజు సాయంత్రం 3-15 గం. లకు తెరువబడుతాయి.

(సం.) డివిజనల్ ఇంజనీరు,
రహదార్ల శాఖ
స్పెషల్ డివిజను, కర్నూలు.

రేపు మధ్యాహ్నం 12-15 నుండి విడుదల.

శ్రావ్యమైన పాటలు, ఉత్తమ విశోధము గల రసవత్తర గాథ.

సవకేతన్స్

కాలాబజార్

తా॥ దేవానంద్, వహీదారెహమాన్, నంద, విజయానంద్, చేతన్ ఆనంద్, లీలాచట్నీస్, కిషోర్ సాహు & హెలెన్.

దర్శకత్వం: విజయానంద్. నిర్మాత: దేవానంద్. సంగీతం: ఎస్. డి. బర్మన్.

లిబర్టీ హైద్రాబాద్. కమల్ హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30 గం॥ కమల్ టాకీస్‌లోమాత్రమేమార్పు: 6 వ తేదీన ఉ॥ 9-30 గం॥ ప్రత్యేకఆట. కమల్ అండ్ లిబర్టీలలో హెచ్చు తరగతులకు ఉ॥ 11-00 నుండి 1-00 గం॥వరకు రు.3-12, 2-50 & 2-00 తరగతులకుఅడ్వాన్సు బుకింగ్. మినర్వాలో ఆటల సమయములో మాత్రమే అడ్వాన్సు బుకింగ్. మినర్వాలో 3 రోజులు మాత్రమే స్త్రీలకు ప్రత్యేక సీట్లులేవు. ఉచిత ప్రవేశములు లేవు.

బాలాజీ పిక్చర్స్ విడుదల.

రేపు సాయంత్రం 3-30 గం॥ నుండి గొప్ప విడుదల

తన దురదృష్టాన్ని ఎదుర్కొని పోరాడిన ఒకబాలిక వీరోచితగాథ

" మీనా కుమారి " నటించిన

అమియ చక్రవర్తి అండ్ మార్సు మూవీస్ సమర్పించు

* అర్ధాంగిని *

నటీనటులు; మీనాకుమారి, రాజ్‌కుమార్, సుభాషోలే, నాజ్, దుర్గాఖోటే, టేమొప్పెట్ రాజా, శివాజి, ఆగాఅండ్ గోపీకృష్ణ నృత్యం

సంగీతం: వసంత దేశాయి. నిర్వహణ, దర్శకత్వం: అజిత్ చక్రవర్తి.

ఒకే పర్యాయం :- ప్రభాత్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

(Trupix) (జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్)

8 వ మహత్తర సంయుక్త వారము

ఘనాల్ కాస్ట్యూల్, హృదయ విదారకమైన ఉత్తమ సాంఘిక చిత్రము

బి. ఆర్. ఛోప్రా వారి

ధూల్ కా ఫూల్

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, మన్‌మోహన్‌కృష్ణ, నంద, లీలాచట్నీస్, దేశిఇరాని,

దర్శకత్వం: వ్యాస్ ఛోప్రా సంగీతం: యస్. దత్తా. రచన: పండిట్ ముఖరంశర్మ.

దిల్ షాద్ హైద్రాబాద్. నేడు 3 ఆటలు; 3-15, 6-15, 9-30 గం॥ ప్యారడైజ్ సికింద్రాబాద్. నేడు 2 ఆటలు: 6-15, 9-30 గం॥

మరియు సాదియా - ఔరంగాబాద్.

మువీస్ ప్రయివేట్ లిమిటెడ్.

(Nima)

16 వ సంయుక్త వారం

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం

రాయల్ హైద్రాబాదు. ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥ అజంతా సికింద్రాబాదు. నేడు 2 ఆటలు: 6-00, 9-30 గం॥

రామా- (వరంగల్.) రమేష్-(నిజామాబాదు.)

పూర్ణాథియేటర్ -విశాఖపట్నం (Nima) తదుపరి మార్పు: హన్మాన్ -రాయ్‌చూర్ రాజశ్రీ విడుదల.

విలువైన వస్తువులను తప్పక దర్శించండి!

సాలార్ జంగ్ మ్యూజియమ్ ఎదుట గల దివాన్‌దేవిడీలో రెండు రోజులు, ఆదివారము & సోమవారము 6, 7 మార్చి 1960 న ఉ॥ 10-0 గం॥ గొప్ప వేలం జరుపబడును.

హైద్రాబాద్‌లోని కీర్తిశేషులైన నవాబుల బంగ్లాల నుండి, సంపాదించబడిన విలువైన వస్తువులు:— పెద్ద సైజులలో ఫ్రెంచిఅద్దములు, క్యూరియోస్, పూర్వపు చైనా కంచువిగ్రహము, క్రాకరి, కట్లరి గ్లాస్‌వేర్, ఇ. పి. వేర్, చాందిలరీలు, బ్యాన్కెట్లు, తివాచీలు, ఇనుపఅలమారీలు, స్టీల్ అలమారీలు, ఎలక్ట్రిక్ పంఖాలు, మేలురకపు ఫర్నిచర్ మరియు అనేకవిధములైన అలంకరణ వస్తువులు, రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాష్ట్రపు తలుపులు, కిటికీలు ఇనుపకమ్ములు మరియు గృహనిర్మాణపు సామగ్రి.

తనిఖీ 4, 5 మార్చి 1960.

జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్
(ఫోన్; 5111)

తినడానికి భయమా ?

హ్యాలెట్స్ మిక్‌శ్చర్

భోజనం తరువాత కల్గే కడుపు నొప్పికి సుస్థిరముగా నివారణ కలుగును.

ఏ. జె. హ్యాలెట్ & సన్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్

86/A నమ్మలియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు-3

ఆంధ్ర సారస్వతమున నే కవుపార్వతీశ్వర కవులయుగం

[రెండవ పేజీ తరువాయి]

భావదాస్యం పోగొట్టుకొనడానికి, భావదీప్తి సంపాదించడానికి సహాయం చేశారు. పరాయి పాలనలో సారస్వత శక్తులు చాలామందికి తన్నిపోయాయి. అందరిలోనే నిలచియున్నవి. ఆ దినాలలో మహాకావ్యాలు చదివే ఆసక్తి జనానికిలేదు; అటువంటి జనం చదువు మీద ఆసక్తి కలవారుగా కావడానికి, ఈ కవిద్వయం చేసిన యత్నం ఒక మహోద్యమమునే కొనసాగించింది. ఆ దినాలలో వరంగభాషా సక్తి కలవారు తెలుగులో చాలా నవరీతులను నిర్మించారు. ముక్తకము మొదలు కథాకావ్యాల వరకూ వీరి రచనలున్నవి. రామాయణ రచన చేట్టగీతలో గేయసుందరంగా వీరినుండి రావాలని శ్రీ పిఠాపురం యువరాజు సంకల్పించడం, వీరు ఆరంభించడంలో కానికి సరిచితము. భావ కవిత్వమనే పదాన్ని మహానంది క్షేత్రమందు జరిగిన ఆంధ్రమహాసభలో అయ్యంకి-గాడిచర్ల- చిలుకూరి- తల్లావఝుల ప్రచారంలోకి తెచ్చారని ప్రతీతి-భావకవిత్వ పదాన్ని అవ్యాఖ్యానం చేయడంకన్న ఆ ఉద్యమ ప్రభావమును అందుకొనడం, పంచి పెట్టడం ఉచితం.

సంస్కృతజ్ఞులైన వారు భావకవితను సంస్కృతంలోనే ఆరంభించి ఉన్నట్లయితే బాగుండేది; నేటి కవిత్వానికి ఒక స్థాయివచ్చేది. ఇటువీచట నయినా సంస్కృతజ్ఞులు కర్తవ్యాన్ని పాలిస్తే లోకం వ్యవస్థితం అవుతుంది. వేంకట పార్వతీశ్వరులు సంస్కృత కావ్యం కూడా వ్రాస్తే బాగుంటుం దనుకున్నాను. పాహిమాం అనాడమీలో ఒక సూచన చేశాను దాన్ని రేపయినా అందరిపాగని ఆశ ఉన్నది. మన సాహిత్యాన్ని మన లక్షణ గ్రంథ మర్యాదలతో సమన్వయించి అందించడం అవసరం. నేటివరకు మన గ్రంథాలపై అపసవ్యమైన ప్రామాణిక విమర్శ రాలేదు. అందువలననే నన్నయాదులను పెద్దవారులను సరిఅయిన మార్గంలో మనవారు ఆస్వాదించలేక పోతున్నారు. ఈ నవీన కవిత్వాలలో చాలా ఉదర్మాలు ఉన్నవి. వాని సమన్వయంతో ఆ కవిత్వాలలో వానిని సమన్వయించాలి. అన్నిటికి సక్కని సారసంగ సమన్వయం వస్తే మేలు.

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము అరవై సంవత్సరాల నుంచి వచ్చిన నవ సారస్వతములో, అరవై మంచి ప్రముఖుల రచనలను సంకలనంచేసి, చక్కగా ఒక లక్ష పర్యాలను కూర్చి ముద్రించి భద్రంగా లోకానికి ఇవ్వాలి. (అరవై వేలైనా మంచిదే-అధ్యక్షులు) అపుడు నవ్యసాహిత్యాంకుర లక్షణలో వేంకట పార్వతీశ్వరుల పద్యాలున్నూ సంకలనం పొందాలి. అందరి కవిత్వము అంతా కవిత్వంలో ఎప్పుడూ స్థిరంగా నిలవదు కొంతే నిలుస్తుంది అనిలోకం చెపుతుంది. మనమూ చెపుతాము. అయ్యంకి వారి షష్టిపూర్తిలో సాహిత్య షష్టిపూర్తి పలికిన నేను, అంతటా సాహిత్య షష్టి సంకలనం చేసికొంటున్నాను. ప్రభుత్వము తగిన సమయంలో తన కర్తవ్యం నిర్వహించితే లోకానికి మేలు.

నుదురుమాటి వేంకట రమణశర్మ

తర్వాత నుదురుమాటి వేంకట రమణశర్మ గారిట్లు భాషించిరి:

"విశ్వ ప్రియస్సును కాంక్షించి కవితగల్లు క్రాంతదర్శుల ప్రతిభ బహుముఖంగా ఉంటుంది. శ్రీ వేంకట పార్వతీశ్వరకవులనుగాని వారిప్రచార కాలాన్నిగాని నేను స్వయంగా ఎరుగను. ఆకాలంగాటిన తరువాత పుట్టిన వాడను. లోకంలో చిత్త సంస్కారం భిన్న రూపంలో ఉండటం సహజం. మన ఆర్షవాఙ్మయం ఈ సంస్కారాన్ని ఐదు స్థాయిలుగా విభాగించింది. వీనికి అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయాలు గా పేర్లు పెట్టింది. ఒక్కొక్క సంస్థానికి ఒక్కొక్క సాహిత్యం చక్కగా రుచిస్తుంది ఈ విధంగా విభాగించి నన్నయనాటి నుండి నేటి వరకూగల సాహిత్యం ఆంధ్రులకుబహుముఖంగా సేవచేసిందంటే అతిశయోక్తి లేదు.

"ఏ కవినైనను భాష-భావం-ఛందస్సు అనే మూడుసాధనాలు ప్రధానాలు. వీనిలో తరతమ భేదము చేత సౌలభ్య కాఠిన్యాలు కవికి అభిలషణీయంగా ఉంటాయి. శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు దేశకాలములను గమనించి బంధుర భావాన్ని కూర్చి సుగమమయిన భాషలో సుకుమారమయిన ఛందఃపద్ధతితో దేశాని కందించినదే "ఏకాంత సేవ".

"నేడు అనంతంగా విస్తృతిగొందిన బాలసాహిత్యానికి ప్రాతిపదిక ఆది కావ్యంలోనే ఉందనితోస్తుంది. వాల్మీకి తన రామాయణ ప్రారంభంలో నూరు శ్లోకాలతో, రామాయణ కథను వివరించాడు. దాన్ని "బాల రామాయణం" అనేపేరుతో వ్యాప్తిలోనికి తెచ్చి మన పూర్వులు మొట్టమొదట బాలురచే అవశ్యంగా ఈ గ్రంథాన్ని పఠింపజేసేవారు ఈ దృష్టిని పెట్టి తెలుగులో "బాలభారతం" ఈ వేంకట పార్వతీశ్వర కవులచే ప్రథమ రచన అని నాభావన- ఆ తర్వాత చాల గ్రంథాలు వెలువడవచ్చు. కాని వీరిశాఖకు చక్కటి కు భారంభం చేశారని నావిశ్వాసం. కేవల వ్యాపారిక వ్యావృత్తిగాక విషయ గౌరవముతో, నాకుతోచిన పలుకులను ఇలా అవ్యవధికంగా పలికాను".

అనంతరం శ్రీ వేంకట పార్వతీశ్వరకవుల రచనలయొక్క ప్రతిభను గురించియు, వైదుష్యమును గూర్చియు, విమర్శక శిరోమణి కోన వెంకట్రాయ శర్మగారును, హిందీ ప్రచారకులు వేమూరి రాధాకృష్ణ శర్మగారును ఉపన్యసించిరి.

శ్రీ అయ్యంకి వేంకటరమణయ్య గారి వందనసమర్పణతో గోష్ఠి కార్యక్రమం ముగిసినది. (ఆ. వి)

తాండూరులో హెచ్. ఎస్. సి. పరీక్షా కేంద్రము

మరి నాలుగు విద్యాలయాలు బహుళార్థక పాఠశాలలుగా మార్పు

హైద్రాబాదు, మార్చి 2

కొడంగల్, కోస్గి, వికారాబాదు, తాండూరులనుండి హెచ్. ఎస్. సి. పరీక్షలో కూర్చొను విద్యార్థుల సౌకర్యార్థమై ఈపదు బోర్డాఫ్ సెకండరీ ఎడ్యుకేషను వారిచే ఒక పరీక్షా కేంద్రం తాండూరులో ఏర్పరచబడుతుంది. ఈమార్చి 31వ తేదీన ప్రారంభముకానున్న పై పరీక్షకు ఈ కేంద్రం నుండి 302 విద్యార్థులకు పైగా కూర్చొనగలరు. రీజినల్ డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షనుగా నున్న శ్రీ మహమ్మదలీబేగ్ గారి కృషి ఫలితంగా పై పరీక్షా కేంద్రి మేర్పడినది. పై ప్రాంతాల విద్యార్థులు లోగా పరీక్షలకొరకై హైద్రాబాదు వెళ్ళవలసివచ్చేది. ఇందువల్ల అతి వ్యయ ప్రయాసలకు లోనయ్యే అవసరమూ తీరినది.

గత హెచ్. ఎస్. సి. పరీక్షలో రాష్ట్రం మొత్తంలో ప్రప్రథముడుగా వచ్చినవిద్యార్థి ఈ తాండూరుప్రభుత్వోన్నతపాఠశాల విద్యార్థియే అన్నది పత్రికాపాఠకులకు విదితమే.

వచ్చే విద్యా సంవత్సరము నుండి సిద్దిపేట, గద్వాల్, తాండూరు మరియు ఆరూరు ఉన్నతపాఠశాలలు బహుళార్థ ప్రయోజన పాఠశాలలుగా మారనున్నవని రీజినల్ డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షనుప్రకటనవల్ల తెలుస్తున్నది.

కార్మిక చట్టాలు-పన్నుల చట్టాలు

న్యాయవాదులు బాగా అవగాహన చేసుకోవాలని వరంగల్‌లో ప్రధానన్యాయమూర్తి ఉద్బోధ

వరంగల్, మార్చి 2

ఫిబ్రవరి 27న స్థానిక కోర్టుల పరిశీలనకయి ఇక్కడికి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి వరంగల్ న్యాయవాదుల సంఘసమావేశంలో మాట్లాడుతూ న్యాయవాదులు కార్మికచట్టాలను పన్నుల చట్టాలను తగుశ్రద్ధతో అవగాహనచేసుకొని సమర్థతను పెంపొందించుకోవలసినదిగా సలహాఇచ్చారు. అదేసందర్భంలోహారు పరిపాలనా న్యాయస్థానాల విధులను గురించి దైనందిన న్యాయపరిపాలనను గూర్చి సుదీర్ఘంగా పేర్కొన్నారు.

న్యాయవాదుల సంఘ కార్యదర్శి శ్రీ వి. హరిహరరావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

ప్రధాన న్యాయమూర్తి రోటరీ క్లబ్ సమావేశంలో కూడ ప్రసంగించారు. (ఎ. ఎన్. ఎస్.)

62 కడ్డీల బంగారం, రూ. 2వేల దొంగతనం

యజమానిని వంచించిన ఉద్యోగి

హైద్రాబాదు, మార్చి 2

కర్నూలులోని ప్రసిద్ధనగల వర్తకులయిన శ్రీ వెంకటచెట్టి అందుకం పేని ఉద్యోగి టి సుబ్బయ్య 62 కడ్డీలబంగారం రూ. 2 వేలతో వ్యాపారార్థమై హైద్రాబాద్ వచ్చి కేంద్రి నేర విచారణభాగంలో, తనను ముగ్గురు దుండగులు సికింద్రాబాదు స్టేషనులో అడ్డుకొని తనవద్దనున్న మొత్తం బంగారాన్ని, రూపాయలను లాక్కుపోయారని, ఫిర్యాదుచేశాడు. ఆపైన శ్రీ హనుమంతనాయుడు ఎ. సి. పి. ఆధ్వర్యంలో "దొంగలను" పట్టుకోవే ప్రయత్నానికి ఉద్యమించే ముందు సదరు ముద్దాయిని "దొంగల"గురించి కొన్ని వివరములడుగగా తడబడుచేతనూ ఆతనుఅల్లిన పెనగులాట కథనంలో దుస్తులేమీ చెక్కుచెదరకపోవుట చేతనుపోలీసుఅధికారులు అనుమానించి క్రాస్ పరీక్షచేసేసరికి ఇది కల్పితమైన దొంగతనమని ముద్దాయియే నేరస్తుడని తేలినది.

సుబ్బయ్య ఈ బంగారాన్ని నగదు మొత్తాన్ని కర్నూలులో తన ఇంటనే దాచివచ్చాడట. ఒక పోలీసుదళం పై మొత్తాన్ని వశపరచుకొనుటకయి సుబ్బయ్యవెంట కర్నూలుకు వెళ్ళింది. అతనిపైన నమ్మక ద్రోహం కింద మరియు తప్పుడుఫిర్యాదు చేసినందుకుగాను కేసు నమోదు చేయబడినది.

ఆంధ్రప్రదేశ్ విషపదార్థాలు నిబంధనలు

లైసెన్సు పొందవలసిన విషపదార్థాలు

హైద్రాబాద్, మార్చి 2

1959 ఆంధ్రప్రదేశ్ విషపదార్థాల నిబంధనలు 10-11-59వ తేదీగల గజెటులో ప్రకటించబడ్డాయి. ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికంతటికీ వర్తిస్తాయి. ఇందులోని 4వ నిబంధన ప్రకారం ఏ వ్యక్తి ఏ రకమయిన విషవస్తువును లైసెన్సులేకుండా అమ్మటం గాని, అమ్మకానికి ఉంచుకోవటము గాని జరుగకూడదు. అందుకు లైసెన్సు పొందటానికిదరఖాస్తులు"బి"ఫారంలో దానికి సంబంధించిన అధికారికి పోలీసు కమీషనరు పెట్టుకోవలెను. కాబట్టి విషవస్తువుల అమ్మకానికి సంబంధించిన వ్యక్తులందరూ లైసెన్సుకోసం దరఖాస్తులు, బి ఫారంలో 15 రోజులలోగా పెట్టుకోవాలి. ఈ ఫారాలు హైదరాబాదు పోలీసు కమీషనరు కార్యాలయంనుండి పొందవచ్చును. లైసెన్సు కావలసిన విషవస్తువులుఈ దిగువ ఇవ్వబడ్డాయి.

1. యాకోనైట్, యాకోనిటైన్, లిన్, యాకోనైటు, టింక్చు, యాకోనైటు 2. ఆర్సినిక్ మెటల్, ఆర్సినియస్ ఆక్సైడ్ (తెల్లఆర్సినిక్.) పసుపు ఆర్సినిక్ (ఆర్సినిక్ సల్ఫైడ్, పసుపు ఆర్సిమెంటు). ఎరుపు ఆర్సినిక్ (రెగ్యులర్) కాపర్ ఆర్సినైటు (స్కిల్స్ పసుపు), కాపర్ యసిటో ఆర్సినైటు (పారిస్ పసుపు), లిక్కర్, ఆర్సినికాలిస్ లిక్కర్, ఆర్సినిక్ హైడ్రోక్లోరైడ్, ఆర్సినిక్ క్లోరైడు, ఆర్సినిక్ బ్రోమైడు. ఆర్సినిక్ యెల్లో సల్ఫైడు. ఆర్సినిక్ రెడుసల్ఫైటు, గారి పాషాణం. 3. ఆట్రోపైన్, ఆట్రోపైను సల్ఫేటు, లిక్కర్ ఆట్రోపైన్ సల్ఫేటు, ఆట్రోపైన్ తయారు చేయటమూ, యితర లవణాలు. 4. బేరియం సల్ఫైడు, బేరియం సైనైడ్, బేరియం క్లోరైడు, 5. బెల్లదన్న వేళ్లు, బెల్లదన్నఆకులు. బెల్లదన్ననుంచి ఏరకమయిన తయారీగాని లినిమెంటు బెల్లదన్న. 6. పొటాషియం సైనైడు, సోడియం సైనైడు, ఆసిడుహైడ్రో సైనిక్ (ప్రుసిక్) కాన్సెంట్రేటుచేసినవి, డైల్యూటు చేసినవిన్నీ. 7. దతూరా ఆకులు, విత్తులు (స్ట్రామోనియం) 8. మార్కింగ్ నట్స్ 9. నక్స్ వమికా విత్తనాలు, నక్స్ వమికానుంచి ఏరకమయిన తయారీయైనవే. 10 పసుపు పచ్చ భాస్వరము, 11. పికోటాక్సిన్, 12 సవిన్ తైలం (సవిన్ తైలం), 13. స్ట్రిఛైను, స్ట్రిఛైను హైడ్రోక్లోరైడు, స్ట్రిఛైను సల్ఫేటు, లిక్కరు స్ట్రిఛైను హైడ్రోక్లోరైడు.

14 టెటాక్సిన్ ఇనుము 15. యాంటిమొనీ కంపౌండ్సు, ఆర్గానిక్ ఇనార్గానిక్ కూడా (వినమ్ యాంటిమొనీయలి బి.పి.సి. 34 మినహా) 16 కాంథారిడ్స్, టింక్చు కాంథారిడ్స్, కాంథారిడ్స్, టింక్చు కాంథారిడిన్ 17. ఫినాల్ మూడు శాతంకంటె ఎక్కువగా వున్న కార్బోలిక్ ద్రావకము. 18. ఫ్లోరిన్ హైడ్రోటు. 19. హయోస్యామస్ (హైన్‌బేన్ లేక ఘోరసాని అజ్వాన్) ఆకులు, లిక్కర్ హయోస్యామైన్ సల్ఫేటు, హయోస్యైన్ హైడ్రోబ్రోమైడ్. 20. మెర్క్యురీ ఆక్సైడ్స్ (ఎరుపు, పసుపు పచ్చ. నలుపు), అమ్మోనియేటెడ్ మెర్క్యురీ సల్ఫోఫైడ్ మెర్క్యురిక్ టాక్సైడ్, కరోసివ్ సబ్లిమేట్ (మెర్క్యురీ-క్లోరైడ్). 21. ఆక్సాలిక్ ద్రావకము, సోడియా ఆక్సాలేట్, పొటాసియంఆక్సాలేటు అమోనియం ఆక్సాలేటు. 22. ఎర్ర భాస్వరము, ఎర్రభాస్వరం కలిగిన ఎలుకవిషం 23 స్ట్రోఫాంథస్ స్ట్రోఫాంథిన్, స్ట్రోఫాంథస్ లిక్కర్, టింక్చుస్ట్రోఫాంథస్ 24క్లోరోఫారమ్25. హైడ్రోక్లోరిక్, సైట్రిక్, సల్ఫ్యూరిక్ ద్రావకాలు 26 క్రిమిహారులు- 1. పెరాక్సియన్ 2. టెటాక్సిక్ పైరో ఫాస్ఫేటు 27. ఎలుకలను చంపేమందు- ఆల్ఫానాఫ్థిలథియోయూరా 28 ఫంగిసైడ్స్- 1. ఎథ్యోక్సీ ఎథిల్ మెర్క్యురీ క్లోరైడ్ 2. ఫినైల్ మెర్క్యురీ ఫార్మేట్ 3. ఫినైల్ మెర్క్యురీ యాసిటేట్ 4. ఎథిల్ మెర్క్యురీ క్లోరైడ్ 5. ఫినైల్ మెర్క్యురీ క్లోరైడ్ 6. ఫినైల్ మెర్క్యురీ యూరియా 29. పుమ్మిగాంట్స్- 1. మెథిల్ బ్రోమైడ్ 2. ఈ దిగువ పైవన్నీ- అ. లిక్విడ్ హైడ్రోథియోక్యానిక్ ద్రావకం ఆ. కాల్సియం, సోడియం 30. సయానీలు- పైన పేర్కొన్న విషవస్తువులతో కూడిన అన్నిరకాల తయారీలు.

వెండి,బంగారాల ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

హైద్రాబాద్, మార్చి 1

సిద్దంబర్ బజార్. ఫోన్ నెం: 4890

బంగారం	131-12-0
అశోక్ చీప్స్	132-0-0
సవరను	84-0-0
వెండి తు॥ 100కి	219-0-0
చిల్లర తు 1 కి	2-3-6

తండ్రులకన్నా తల్లుల గురుతర బాధ్యత

పిల్లల విద్యార్జన విషయంలో కలదని మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి

వరంగల్, మార్చి 2

జనగామ ఆంధ్రభాషాభివర్ధని హైస్కూలు 15వ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ఆహార, వ్యవసాయ, కార్మికశాఖలమంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డిగారు విద్యాస్థాయి తగ్గుటలేదనియు కావనినదల్లా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దాని స్థాయిని పెంచటమేనని తెలిపారు.

విద్యార్థుల అవిధేయతను గురించి మాట్లాడుతూ ఇందుకు విద్యార్థులలో భావ పరివర్తన చాల అవసరమని చెప్పారు. సాంఘిక జీవిత విలువల స్థాయి అభివృద్ధి అయ్యేందుకుతోడ దారి లాగలచర్యలతీసుకోవాలన్నారు.

స్కూలు అధికారుల నుద్దేశించి పరీక్షలలో ఎక్కువ శాతం ఫలితములకై తక్కువవిద్యార్థులను తీర్చుకోవడమంత సమంజసమైన పద్ధతి కాదన్నారు. స్కూలు భవన నిర్మాణంలో స్థానిక ప్రజలు ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందిగాసలహాఇస్తూ తాముప్రభుత్వపరంగా సహాయము లభించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. శ్రీ గోకా రామలింగం మంత్రిస్వాగతమిచ్చారు శ్రీనివాసరావు, రాఘవాచారి గార్లు కూడ ప్రసంగించారు.

మధ్యాహ్నం పకేలుగూడెమునకు భవనప్రారంభోత్సవానికై వెళ్ళినప్పుడు స్థానికప్రజలు మంత్రికి ఘనమైన స్వాగతమిచ్చారు. ఆసందర్భమున మాట్లాడుతూ పిల్లల విద్యార్జన విషయములో తండ్రులకన్నా తల్లులపై గురుతరబాధ్యతకలదనియూ అందుకుగాను బాలికల విద్యాప్రాముఖ్యమును ప్రజలు గుర్తించుట ఎంతైనా అవసరమనివక్కాణించారు.

ఈసందర్భములో జిల్లాకాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కనకరత్నమ్మ ఎం.ఎల్.ఏ. శ్రీ గోకా రామలింగం ఎం.ఎల్.ఏ, శ్రీ బి. కేశవరెడ్డి ఎం, ఎల్.ఏ., శ్రీ నర్సిములు, శ్రీ సోమా నార్సింహారెడ్డి,గార్లు ఉపన్యసించారు.

మంత్రి జనగామలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ రైతుల సమస్యల్ని ప్రస్తావించారు. (ఎ.ఎన్.ఎస్.)

వాడపల్లిలో సమితిమేలా

భువనగిరి, మార్చి 2

మిర్యాలగూడెం పంచాయతి అధ్వర్యమున వాడపల్లి గ్రామములో ఈనెల 27వ తేదీన మేలా ఏర్పాటు చేయబడినది. శ్రీకొండాలక్ష్మణ్ (లఘు పరిశ్రమలమంత్రి) మేలాను ప్రారంభించారు. శ్రీశాస్త్రి వరకుమార్ (జిల్లా కలెక్టరు) అధ్యక్షత వహించారు. శ్రీ జి.యస్. రెడ్డి, (జిల్లాపరిషత్తు అధ్యక్షులు) ప్రసంగించారు శ్రీ చల్లా సీతారాంరెడ్డి (సమితిఅధ్యక్షులు) మంత్రికి స్వాగతము చెప్పారు శ్రీ కొండాలక్ష్మణ్ ప్రసంగించుచు. బ్లాక్ మేలానుఆయాబ్లాకులలో, జరిగిన అభివృద్ధిని సమీక్షించి, నూతన కార్యక్రమాన్ని రూపొందించుట ఎంతైన అవసరమని ఉద్ఘాటించారు. ప్రజాస్వామిక పరిపాలన వికేంద్రీకరణద్వారా లభించిన అధికారాన్ని సద్వినియోగపర్చి దేశాభ్యుదయానికి తోడ్పడ వలసినదని సమితుల సభ్యులకు సలహాలనిచ్చారు.

సింహద్వారానికి వెండి తలుపులు

యాదగిరిగుట్ట, మార్చి 2

శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహస్వామి వారి సన్నిధిలో నేటి ఉదయం 6-30 లకు నూటయాభైమంది శ్రీ వైష్ణవులు వేదపఠనంకావిస్తుండగా సింహద్వారానికి వెండితలుపులు ప్రతిష్ఠించడం జరిగింది.

సికింద్రాబాద్ వాస్తవ్యులైన శ్రీ గుండా ఈశ్వరయ్య, బొంగు భీమరావుగార్లు దాదాపు 22 వేల వ్యయముతో "బనారస్" పని నిపుణులచేత వెండిద్వారాలపై బంగారు పూతతో ఈద్వారాల్ని శ్రీ స్వామివారికి సమర్పించారు. మొన్న ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ నరసింహంవచ్చి స్వామిని పూజించారు.

ఈనెల 4వ తేదీన రాష్ట్రగవర్నరు సతీసమేతంగా విచ్చేసి ఈ ద్వారాలను ఉద్ఘాటిస్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై నేటికి మూడు రోజులైనవి. దాదాపు ఈ మూడు రోజుల్లో 15వేల మంది భక్తులు స్వామి వారిని సేవించి తరించారు.

నేటిఉదయం వందలాది శ్రీవైష్ణవులు, బ్రాహ్మణులు ముక్తకంఠంతో వేదపారాయణంచేస్తూండగా గాయత్రి వ్రతపు ప్రారంభమైంది. ప్రతిరోజు నలుమూలలనుండి దాదాపు 5వందలమంది ప్రముఖులుండిగులు ఈ వ్రతమునకు హాజరైనారు. వీరలకుఉపనయనాలుకూడా చేయబడినవి. సమస్త గాయత్రీ జపాలు జరిగినవి. (మా. వి.)

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 2

ప్రారంభము	32. 59
ముగింపు	32 50

భద్రాచల దేవాలయ పునరుద్ధరణ

విరాళాలకు ఆదాయపుపన్ను మినహాయింపు

హైద్రాబాద్, మార్చి 2

ధర్మాదాయ, దేవాదాయాలు, సహకార శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి. యీరిగువ ప్రకటనను జారీచేశారు:

"1922వ భారతీయ ఆదాయపు పన్ను చట్టాన్నుండి శ్రీ భద్రాచల సీతారామాలయ ఉద్ధరణ నిధికి సమర్పించే విరాళాలు మినహాయింపు జేయబడినట్లు ప్రజలకు, సంస్థలకు తెలియ జేయటము నాకెంతో ముదావహముగా ఉంది. మినహాయింపు ఆజ్ఞను మంజూరు జేయటానికి ఆదాయపుపన్ను కమీషనరుగారు సంతోష పూర్వకముగా అంగీకరించారు. ప్రజలకు, ఇతరసంస్థలకు తెలిసేందుకుగాను ఆ ఆజ్ఞాపత్రాన్నిగూడ దీనితోపాటు ప్రకటించుచున్నాను."

"1922వ భారతీయ ఆదాయపు పన్ను చట్టములోని 15బి సెక్షను క్రింద, ఆ సెక్షనులో నియమించిన పరిమితులకు లోబడిన. శ్రీ భద్రాచల సీతారామాలయ ఉద్ధరణ సంఘము, హైద్రాబాదుకు సమర్పించే విరాళాలు మినహాయింపు జేయబడినాయి."

దిగుమతి, ఎగుమతుల వ్యాపార కంట్రోల్‌లో మెట్రిక్ పద్ధతి

పన్నులు, కస్టమ్సు డ్యూటీలు వసూలు చేయటములో 1960 ఏప్రిల్ 1వ తేదీనుండి తూకాలు, కొలమానాలకు దశాంశ పద్ధతిని ప్రవేశపెట్టటానికి కేంద్ర ప్రభుత్వము నిర్ణయించటాన, దిగుమతులు, ఎగుమతులు వ్యాపార కంట్రోలులోకూడా అదే తేదీనుండి దశాంశపద్ధతిని, యీరిగువ ఉదాహరించినవిషయాలవరకు.అమలు పెట్టటానికి నిశ్చయించటము జరిగింది.

1. దిగుమతులు, ఎగుమతుల విషయంలో అన్ని కౌకారవాణాపత్రాలు దశాంశ ప్రమాణాలలో ఉంటాయి. 2. ఏ వస్తువుకైనా లైసెన్సు పరిమాణాన్ని బట్టి ఉన్నప్పుడు (ఉదాహరణకు ముడి జనుము), కొత్తకోటాసర్టిఫికెట్లు లైసెన్సులు దశాంశ ప్రమాణాలలో ఇవ్వబడతాయి. ఇతరత్రా కూడా, అవసరమైనవాటికి, లైసెన్సులలో పరిమాణాలు దశాంశ ప్రమాణాలలో చూపబడతాయి. 3. లైసెన్సులకోసం దరఖాస్తులు పెట్టుకొనునపుడుదిగుమతి ఎగుమతిదార్లు ఆ వస్తు పరిమాణాన్ని దశాంశ ప్రమాణాలలో సూచించాలి.

ఒంగోలునీటిసరఫరాపథకం

ఒంగోలు నీటి సరఫరా పథకానికి ప్రభుత్వం రు. 34.89 లక్షలు అయే అంచనాలను అనుమతించింది. అయితే చీఫ్ ఇంజనీరు (భవనాలు, ప్రజారోగ్యం) దీనికి వివరణయైమైన ప్లానులు, అంచనాలు తయారు చేయవలసిఉంది. పోతే ఒంగోలు పురపాలక సంఘము పన్ను రేట్లను తగినంతగా పెంచించడానికి అనుమతించటంఒకటి, రెండోది కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖవారు ఈ పథకాన్ని ద్వితీయ పంచవర్షప్రణాళికలోనే చేర్చటానికి సమ్మతించటమూ జరగాలి.

నేడేచూడండి! నేడేచూడండి!

బాలనాగమ్మ

శా: ఎన్. టి. రామారావు, అంజలి, రేలంగి.

నూర్ మహల్

(అంబర్ పేట), హైద్రాబాద్.

(Nima)

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్

టెండరు నోటీసు

నెం. 2 తేది. 1-8-1960

కవాడిగూడ, సికింద్రాబాద్‌లోని ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఆవరణలో దక్షిణము, తూర్పు మూలన దేవాలయమును కట్టుటకు ఆలయపు నిర్మాణములో అనుభవజ్ఞులైన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లపైన "ఆలయ నిర్మాణమునకు టెండర్" అని వ్రాసి జనరల్ మేనేజర్, ప్రాగాటూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్., కవాడిగూడ, సికింద్రాబాద్ అని అడ్రసు వ్రాసి, అట్టి కవరును 21-8-1960 సా॥ 2-00 లోపున టెండరుపెట్టెలో వేయవలెను. టెండర్లు 21-8-1960 సా॥ 3-00 గం॥ టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

2. కోరబడిన డిపాజిట్ పైకము రు. 820/- లు నగదులో కార్పొరేషన్ క్యాషియర్‌కు చెల్లించి రసీదుపొంది, అట్టి రసీదును మరియు ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్‌ను టెండరువెంట జతపరుచవలెను. ఆ విధముగా పంపనట్టి టెండర్లు నిరాకరించబడును.

3. ప్లానులు, టెండరుఫారము మరియు షెడ్యూళ్ళను, కంపెనీ సివిల్ ఇంజనీర్, కవాడిగూడ వారినుండి నెట్టుకు రు. 3.06 చెల్లించిన పొందవచ్చును. ఇతర ఫారములలో పంపించు టెండర్లు అంగీకరించ బడవు.

ఏ కారణము చూపక, ఏ టెండరైన లేక పూర్తి టెండర్లయిన నిరాకరించుటకు జనరల్ మేనేజర్‌కు పూర్తి హక్కు గలదు.

జనరల్ మేనేజర్,

ప్రాగాటూల్స్ కార్పొరేషన్, లిమిటెడ్.,

4 వ సంయుక్త వారము

ప్యాలెస్ హైద్రాబాద్. నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

అలంకార్ సికింద్రాబాద్. నేడు 2 ఆటలు: 6-00, 9-30 గం॥

మరియు మోహన్- నిజామాబాద్.

మార్కండేయ - వరంగల్.

(Trupix) —విజయవిడుదల.

వేలం ప్రకటన

సుమారు 30,000 ఘనపుటడుగులు లేకుకలవ 10,000 ఘనపుటడుగులు పైజు కట్టు గవర్నమెంటు టింబర్‌డిపో జన్నారంలో 1960 మార్చి 14 మధ్యాహ్నం 1 గంటకు మరియు రెండవరోజు వేలం వేయబడును.

ఇతర నిబంధనలు డివిజనల్ ఫారెస్టులఫీసు మంచిర్యాల, ఆదిలాబాదు జిల్లానుంచి తెలుసుకొనవచ్చును.

(సం.) కె. వి. యస్. బాబు

డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు

మంచిర్యాల.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క వాయిదాబడిన సమావేశమును దారుషఫా కార్పొరేషన్ హాలులో 5-3-1960 శనివారం సా॥ 3-0 గం॥ జరుపబడి దిగువవిషయములు చర్చించబడును.

ఎజెండా నెం. 25 తేది 3-2-1960 లోని అంశములు 2 నుండి 52 వరకు మరియు ఎజెండా నెం. 26 తే॥ 8-2-1960 లోని అంశములు 54 మరియు 55.

(ఆర్. ఆర్. మహేంద్ర)

మున్సిపల్ సెక్రెటరీ.

రేపు మధ్యాహ్నం 2-15 నుండి గొప్పవిడుదల

ఈ చిత్రం విడుదల సందర్భంలో వివరించవలసిన విషయాలు-నటీనటులను ఎన్నిక చేసుకోవడములో పాత్రలనుసరించిరీతులు. కథను ఎన్నుకోవడములో నేటి సాంఘికజీవితంలో దస్తున్న అవస్థల ఫలితాలు వివరించాలనుకున్నారు మీరు చూచి నిర్ణయించండి.

శ్రీ సారథి స్టూడియోస్ వారి

* కులదైవం *

హైద్రాబాద్‌లో నిర్మించబడిన చిత్రం.

తారాగణం: అంజలీదేవి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ, చలం, రేలంగి.

దర్శకత్వం: జి. కబీర్‌దాస్. సంగీతం: వేణు.

దీపక్ మహల్ - హైద్రాబాద్.

ఆటలు: 2-15, 6-00, 9-30 గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్. ఫిక్చర్ ప్యాలెస్ - నిజామాబాదు.

నవయుగ రిలీజ్.

(Trupix)

రేపు మధ్యాహ్నం సా॥